
చిన్న నవల



# ఎల్లోరా

## బలివాడ కాంతారావు




**ఆడా, మగా యెందరో అతని రాకకోసం యెదురు చూస్తున్నారు.**

అతనింకా పూజ గదిలోనే వున్నాడని వినిపించే సరస్వతీ స్తోత్రం చెప్తోంది. ఇతను మహారాజు కాదు- అతని క్రింద మంత్రీ కాదు. ఏ అధికారాలు లేనివాడు. పోనీ పురోహితుడూ కాదు. వైద్యుడూ కాదు. ఈ శివానందుని పేరు జ్యోతిష్యంలో ఆ చుట్టుపట్ల ఆమడ దూరంలో ప్రఖ్యాతి పొందింది.

వాని పేరు యీ ఒక్క ప్రతిష్ఠానపురంలోనే కాదు: యించుమించు రాష్ట్ర కూట రాజ్యమంతా వినివున్నారు. మహా శిల్పాచార్యుడు కోకసుడు. అతని ప్రక్కనే కూర్చున్న వానిని యెవ్వరూ గుర్తుపట్టలేదు.

అక్కడ మూగిన చాలమందిలో ఒక విధమైన ఆవేదన వుందని చెప్పడానికి వాళ్లలో వాళ్లు అనుకుంటున్న మాటలే చెప్తున్నాయ్. ఈ చింత యిక్కడే కాదు ప్రతిష్ఠానపురం



వీధుల్లోనూ, బజారుల్లోనూ, ఇళ్ళల్లోనూ వ్యాపించింది.

ఇంతమంది ప్రజల అభిమానానికి నోచుకున్న ఆ మాతృమూర్తిని వీళ్లెవరూ దర్శించలేదు. పరోక్షంగా ఆమె అమృతహస్తాన్ని తాకిన వాళ్లే యీసామాన్య ప్రజ.

"మహారాజును గొప్పవాడిని చేసిందెవరు? మహారాణి పరమేశ్వరి. ఆమె భక్తి విశ్వాసాలు, మంచి ప్రవర్తన, సామ్రాజ్యంలోని ప్రజలందరి ఐశ్వర్యాలతో సుఖ పెట్తోంది."

ఇలా యెన్నో విధాల మహారాణిని కీర్తిస్తూ ఆమె అనారోగ్యం నించి వేగంగా కోలుకోవాలని మొక్కుకుంటున్నారు. శివానందుని నుంచి పిలుపురాగానే ముందున్న కోకసుడు లోనికి వెళ్లాడు. శివానందుడు ఉత్కంఠతో చెప్తుంటే బయట వున్న వాళ్లకు వినిపిస్తోంది. కోకసుడు చెప్పుకున్న సంకట పరిస్థితి తనది కాదు. ఒక శిల్పి భార్య- పిచ్చెక్కింది. ఆమె పిచ్చినించి బయటపడ్తుందా? పడే అవకాశం వుంటే యెప్పుడు? అని అడిగాడు కోకసుడు.

బయటకు వచ్చిన కోకసుని ముఖం వాడిపోయి వుంది. బాధతో బరువెక్కి తలవంచి మెల్లగా అడుగులు వేసుకుంటూ వెళ్లిపోయాడు. కొద్ది నిముషాలు ఘోర నిశ్శబ్దం. అతను వెళ్లాక చిన్న గుసగుసలు. రెండో వ్యక్తి కోసం యింకా పిలుపు రాలేదు. అతను మిగతా వాళ్లవేపు విదానించి చూస్తున్నాడు. ఏదో దుర్ముహూర్తం వున్నట్లు అది దాటితే గాని, పిలుపురాలేదు.



ఆ రెండో వ్యక్తి లోపల కాలుపెట్టగానే శివానందుడు యెగా దిగా కళ్ళప్పి చెప్పిచూశాడు. కూర్చోమని సైగచేశాడు. అతని సమస్య యేమిటో అడక్కుండానే తాళపత్రంపై హోరా చక్రం గీస్తున్నాడు. గీశాక యింకోసారి ఆ వ్యక్తివేపు నిదానంగా చూసినప్పుడు అతను సవినయంగా-

"నా భార్య రోగాన్ని యే వైద్యుడూ నిదానం చెయ్యలేకపోయాడు. ఈ వ్యాకులతనుంచి యెప్పుడు బయటపడ్తాను?"

శివానందుడు చిన్న నవ్వుతో ఆ హోరా చక్రాన్ని చూస్తూ-

"ప్రథమ, సప్తమ, అష్టమ స్థానాలలో శుభ గ్రహాలున్నాయి. రోగం నయం అవుతుంది. దశమందు గజ కేసరి యోగం వుంది. నీ పేరు ప్రతిష్టలను కలకాలం నిలిపే యేదో ఒక గొప్ప కార్యం చేస్తావు."

"నా భార్య ఆరోగ్యం కోసం పరితపిస్తున్న సామాన్యుడ్ని. రోగం నయం అవుతుందని చల్లని కబురు చెప్పారు. ఆవిడని దక్కించుకోవడమే ఒక గొప్ప కార్యం" అన్నాడు సవినయంగా.

శివానందుడు నవ్వి అన్నాడు.

"ఈ విషాదయోగం నుంచి బయటపడి, దైవ నిర్ణయమైన ఆ గొప్ప ప్రజా కార్యాన్ని సాధిస్తావు. శ్రీఘ్రస్య శుభం."

ఇక శివానందుడు మాటాడలేదు. ఆ వ్యక్తి ఒకసారి అతనికి ప్రణామం చేసి, బయటకు వచ్చాడు. మారువేషంతో ప్రతిష్టానపురంలో యీశివానందుని చూసిన మహారాజాధి రాజ పరమేశ్వర పరమ భట్టారక కృష్ణరాజుల వారు అనారోగ్యంతో వున్న మహారాణీ పరమేశ్వరి దగ్గరకు సామాన్యుని వేషం మార్చి వచ్చారు. అతను వచ్చేసరికి అంతఃపురంలో ప్రధాన వైద్యుడు, ఆస్థాన జ్యోతిష్యుడు, మహామంత్రి, వేగులవాళ్ల అధిపతి, సేనాని వచ్చారు. పరమేశ్వరికి స్వయంగా సేవ చేస్తున్న రెండో కోడలు ధృవుని భార్య, శీలాదేవి దగ్గరనే వుంది. ఈవిడ చాళుక్య రాజు విష్ణువర్ధనుని కుమార్తె. వేంగిపుర సంప్రదాయాలను, మర్యాదలను పాటిస్తున్నది.

మహారాజాధిరాజును చూడగానే అక్కడ వున్న ప్రముఖులందరూ గౌరవ సూచనగా నిల్చొని అభివందనలు చేశారు. మహారాజు కూర్చున్నాక మొదట ప్రధాన వైద్యుడు రోగం నిదానం చేశానని, త్వరలో ఆమె ఆరోగ్యం కుదుట


WITH BEST COMPLIMENTS FROM

SIRI TRAVELS

B-5, MADHU COMPLEX,

MOGALRAJAPURAM

VIJAYAWADA - 520 010

Phone: 0866-63848

TEJA PUBS

A SERVICE CELL FOR NRI'S

## వార్తావాణి

దేశమనే దేహంలో
సర్వ విధులూ నిర్వహించే
ఏకైక జ్ఞానేంద్రియం
సూర్యుడికి కూడా
మేల్కొలుపు పాడే
శుభోదయం పత్రిక
ప్రపంచానికి వార్త
గరిమనాభి కేంద్రం
ఉదయం వార్తల టీ త్రాగి
మధ్యాహ్నం వార్తల్ని ఆరగించి,
రాత్రి వార్తల పడకపై
రమ్య స్వప్నాల్ని నల్లుకుని
నిద్రించే "ఇన్వర్టిబ్రేట్స్" సంగతి కేమిగాని,
స్పందించే ప్రతి మనోక్షేత్రంలో
పరిపూర్ణ చైతన్య ఫలాల్ని
పండించగల మానస సృష్టి.
అందుకే పత్రికతో తెలవారడం,
తెరచాటు నాటకాలకి తెరవాలడం.
అది, మనం నేర్చే మాటల్ని
మధురంగా పల్లించే
పెంపుడు చిలక కాదు
పంజరాల్లో ఇమడిపోయేందుకు
పరిశోధనా శిఖరాంచలాల నుండి
ప్రతి కదలికనూ పరీక్షగా చూసే
విశ్వవిహంగం-
అబద్ధాలలో అందం వెదికే కళ్ళకు
నిజమే కాదు
'నీడ' కూడా భయం కల్గిస్తుంది.
తన మొహం చూసే
తమాయించుకోలేని వాళ్ళకి
అద్దం విలువ ఏం తెలుస్తుంది?
అద్దాల్ని బహిష్కరించడం
ఆత్మ శిక్ష విధించుకోవడమే గదా!
నీడకు వెరచి చీకట్లోకి వెళ్ళడం
నిన్ను నీవే వెలివేసుకోవడం గదా!
పత్రిక ఇజాల్లో కాదు
నిజాల్లో ఊపిరిపోసుకున్న నిప్పు
అంటుకోవడమే తప్ప
ఆరిపోవడం తెలియదు

—డి.చంద్రశేఖర్

పడ్తుందనీ చెప్పాడు. జ్యోతిష్యుడు అష్టమశని ప్రభావమే యీ అనారోగ్యమని ఆయుర్దాయానికి ఢోకాలేదని చెప్పాడు. ఇలా అందరూ చెప్పిన ఆశాజనకమైన మాటలు విన్న కృష్ణరాజు ఒకసారి అందరివేపూ చూసి, భార్య వేపు చూశాడు. ఇద్దరి కళ్లూ భేటీపడ్డాయి. ఆమె కాస్సేపయ్యాక ప్రశాంతంగా-

"నాకే జబ్బూ లేదు. నా విచారం నా మనసును నమిలి మింగేస్తోంది. నేనెలా ఆ విచారాన్ని జయించగలను?"

"దాతా, దైవం రెండూ వుండాలి కదా" అని ప్రధాన వైద్యుడంటే.

"నిజం స్వర్గానికి బాట అని ధర్మదేవత ప్రవచనం కదా! నేను నిజం తెలుసుకుంటే నా విచారాన్ని జయిస్తాను. ఈ రాష్ట్ర కూట మహా సామ్రాజ్యంలో ధర్మ పరిపాలనకు కారకులైన పెద్దలందరూ యిప్పుడు యిక్కడ వున్నారు. నేనొక ప్రశ్న వేస్తాను. నిజం చెప్తారా?"

"అడగండి మహారాణీ" ఏక కంఠంతో అంతా అన్నారు.

"ఈ మహా సామ్రాజ్యంలో ఒక శూద్ర వనితకు మానభంగం జరిగిపోయింది. అదీ యెక్కడ? మహారాజాధిరాజు దంతి దుర్గుడు ఏల్లూరాలో కట్టించిన దశావతార ఆలయంలో! అదీ పై అంతస్థులో తాండవ నృత్యం చేస్తున్న శివుని శిల్ప సన్నిధిలో! ఈ ఘోరాతి ఘోరానికి పాల్పడ్డ వాడెవడో చెప్పండి? వాడెవడు? - వాడెవడు?" ఆవేదనతో ఆమె లేచిపోయింది.

అన్ని తలలు వంగిపోయాయి. అంతా మూగవాళ్లయిపోయారు.

కాస్సేపు నిశ్శబ్దం.

"మీరంతా వెళ్ళవచ్చు" మహారాణి ఆజ్ఞ. దగ్గరగా వున్న రెండో కోడలును, పరిచారికలను కూడా పొమ్మంది. అప్పుడు కృష్ణరాజును దగ్గరగా రమ్మని సైగచేసింది. అతను రాగానే మల్లీ పరుపుపై ప్రాలి భర్తను పరుపుపై ప్రక్కన కూర్చోమంది.

"మహారాజా! మీ చుట్టూ మీ అంగాలుగా పాలనకు పెట్టుకున్నారే, వీళ్ళంతా ముఖస్తుతి చేసేవాళ్లు. నిజాన్ని ఖూనీ చేసేవాళ్లు. అబద్ధం చెప్పగలిగే మీ పరిజనంలోని వాళ్ల మీ శత్రువుకన్నా మీకు అపకారం చేసి మిమ్మల్ని, మీ సామ్రాజ్యాన్ని కూల్చేస్తారు."

"అసలు వాళ్లెవరూ పెదాలు విప్పలేదు. అబద్ధం ఆడారని యెలా అనగలుగుతున్నావ్?"

"ఆ మౌనం యెందుకు? నిజం దాచడానికేనా? అలా మౌనంతో నిజాన్ని దాచినవాడు అబద్ధానికి ఆశ్రయం యిచ్చిన వాడే! వీళ్లంతా వాళ్ల అంతస్థులు పెరగడానికి ప్రాకులాడే అహంకారులు. వీళ్ల అహంకారం ప్రజలను యిబ్బంది పెట్టి తీరుతుంది. మీరైనా నిజం చెప్పండి" అంది చివరకు కోపం మంచి శాంతించి.

"ఒక విశేషం జరిగింది" అన్నాడు కృష్ణరాజు.

"ఏమిటి?"

"సామాన్య ప్రజ నన్నో దేవతలా చూస్తున్నారు. నన్ను దేవునిగా చూడటం లేదు. కారణం యేమిటో?"

"అనకపోయినా దేవత భర్త దేముడు. దేముడు భార్య దేవత కాక తప్పుతుందా? అసలు ఆ విశేషం యేమిటో చెప్పండి."

"ప్రతిష్టానపురంలో ప్రఖ్యాత జ్యోతిష్యుని దగ్గరకు సామాన్యునిగా వెళ్లాను. ఆయన ఒక విషయం చెప్పాడు. ఇది విషాద యోగమని, కర్మ యోగంలో పడి ఒక గొప్ప కార్యం చేస్తానన్నాడు. భగవద్గీతను గుర్తుకు తెచ్చాడు."

"ఇదేనా విశేషం?"

"కాదు. నా ముందు ప్రఖ్యాత శిల్పాచార్యుడు కోకసుడు శివానందుని దగ్గరకు వెళ్లాడు. అతను తన భార్య కోసం, కాక యింకో శిల్పి భార్య విషయం చెప్పాడు. ఆమెకు మానభంగం జరిగిందట. మతి తప్పిందట! ఎప్పుడు నయం అవుతుందని అడిగాడు."


"శివానందుడేం చెప్పాడు?"

"ఏం చెప్పాడో వినిపించలేదు. బహుశః సైగలతో చెప్పి వుంటాడు. కోకసుడు మాత్రం విచారంగా తల దించుకుని వెళ్ళాడు."

కాస్సేపు నిశ్శబ్దం. పక్కన మహారాణీ కూర్చుంటూ "నాకో మేలు చేసి పెట్తారా?"

"చెప్పు"

"కోకసుని అతని భార్యతో కలిపి ఒకసారి అంతఃపురానికి రప్పిస్తారా?"



"తప్పక అలాగే చేద్దాం?" అన్నాడు మహారాజు.

కోకసుదు, భార్య గుణవతితో రాజమందిరం ప్రవేశించాడు. అప్పటికే స్నానం చేసి పూజ చేసుకుంటే గానీ మహారాణి మనసు కుదుట పడలేదు. ఇద్దరూ రెండు ఆసనాలమీద మహారాణి కోరగా కూర్చున్నారు. ముగ్గురే తప్పించి యింకెవరూ లేరు. మహారాణి పరమేశ్వరీ ప్రసన్న వదనంతో కుశల ప్రశ్న అడిగింది. తరువాత నెమ్మదిగా-

"మహా శిల్పి! మీరు మీ స్వంతం కోసం కాకుండా ఒక దీనురాలి మీద జాలిపడి ఆమె సేవ చేస్తున్నారని విన్నాను. నా సనాతన ధర్మం దీనులను మరచినపుడల్లా దిగజారిపోయింది. దీనులను వుద్ధరించే దీనజనావనులైన మీలాంటి పుణ్య పురుషుల వలనే మళ్ళీ నా సనాతన ధర్మం చిగిర్చి, పుష్పించి లోకాన్ని తియ్యని పళ్ళతో ఉద్ధరించింది. ఎవరా దీనురాలు?"

మహా శిల్పి ఒకసారి తలెత్తి మళ్ళీ తల దించాడు. కాస్సేపటికి గానీ అతని గొంతుక పెగల్లేదు.

"ఆ యిల్లాలి పేరు హారిణి. ఏల్చూరాలో యాదవ కులంలో పుట్టి గొర్రెలు కాసేది. గొర్రెలాంటి అమాయకమైనది. తల్లి తల్లి తప్ప యెవ్వరూ లేరు. హారిణి ఆ కొండ వారలో బొగ్గులోను, సుద్దతోను గొర్రెలు కాస్తూ గీచిన గీతలు చూచి ఆమెను పిచ్చిదనేవారు. కానీ, శిల్పి విశ్వశర్మ ఆమె గీతల్లో ఆమె అపూర్వమైన అందమైన విగ్రహాన్ని చూసాడు. ఆమె స్వరూపం అతని వులి చేసుకుని అతని వూహల సుత్తితో కొట్టి ఆమె విగ్రహాలను చెక్కి ప్రాణం పోసాడు. అగ్రజాతికి చెందిన విశ్వశర్మ హారిణిని పెళ్ళాడి శూద్రుడైనాడు. పదక్కల్‌లో ఒక ఆలయ నిర్మాణం కోసం ఆమధ్యనే వెళ్ళాడు. ఇంకో యేడాది గానీ తిరిగి రాడు. ఆమె ముసలమ్మ దగ్గర వుంది. శూద్ర వనిత అందరి సొత్తు అనుకున్నారేమో! ఎందరో మొత్తుకుపోడానికి ప్రయత్నించారు. కానీ లొంగలేదు. ఒకనాడు దశావతార ఆలయంకు ఉత్తరంగా యేవో బొమ్మలు గీసుకుంటూంటే కొందరు మొత్తుకుపోయి ఆ ఆలయంలో..."

కోకసుదు మరి మాటాడలేకపోయాడు.

"తరువాత యేం జరిగింది?"

"మూడు రోజుల తరువాత ప్రతిష్ఠానపురం శివార్లలో ఒక అభాగ్యురాలు బాధతో మూలుగుతుందని తెలిసింది. గుణవతితో కలిసి వెళ్ళాను. హారిణిని గుణవతి పోల్చుకుంది. ఏం జరిగిందో చెప్తూ చెప్తూ చివర్లో ఒక్కసారి పకాలున నవ్వడం మొదలు పెట్టింది. పిచ్చిదైపోయింది. ఇంటకి తీసుకువెళ్ళాం. వైద్యం చేసినా పిచ్చి కుదరలేదు. అందుకే జ్యోతిష్యులు శివానందుల వారి దగ్గరకు వెళ్ళాను."

"అతనేం చెప్పారు?" అడిగింది మహారాణి.

"తొమ్మిది నెలల తరువాత అవసరమైే రా అని చెప్పారు."

"అలానా?"

"హారిణి బహుశః క్రితం జన్మలో ఏ బిడ్డ నవ్వానో! అప్పుడు గొప్ప చిత్రకారుడేమో!" అపూర్వ జన్మ సుకృతం లేకపోతే శిల్పులనే వుత్తేజపరిచే ఆ గీతలతోనే చిత్రాలను సృష్టిస్తోందెలా? శూద్రుల్లో పుట్టి వున్నత జాతివాడ్ని కట్టుకున్న అదృష్టవంతురాలనుకున్నాం. ఈ అఘాయిత్యం యేల జరిగింది? ఎవర్ని దూషించాలని శివానందులవారిని అడిగాను."

"ఏమన్నారు?"

"అఘాయిత్యం ఆమెకే జరగడానికి కారణం ఆమె కర్మఫలం అనుభవిస్తోంది. ఇక సామాన్య మానవులంతా కర్మను విడిచిపెడ్తే అరాచకం పాలిస్తుంది. అందుకే


# ఇంటిల్లిపాదికీ ఉపయోగకరం ధర స్వల్పం!

ప్రాచీనకాలం నుంచి గుణకారకమైనదని నిరూపించబడిన నల్లతుమ్మలోని నైసర్గిక తత్వములతో కూడిన ఏకైక టూత్‌పేస్టు బబూల్ చిగుళ్లకు ఆరోగ్యం, పళ్లకు దృఢత్వం, శ్వాసకు తాజాదనం చేకూర్చుతుంది.




BALSARA
టూత్‌పేస్ట్ విశేషజ్ఞులు

CHAITRA-B BLS 926 TEL

ప్రజలను, ముఖ్యంగా అనాథలను రక్షించడానికి మన వర్ణ వ్యవస్థలో రాజుకి అధికారం, బాధ్యత అప్పగించాం. ఇంకెవర్ని దూషిస్తావు? బాధ్యత మరచిన రాజునే దూషించు అన్నాడు."

"మానభంగం చేసినవాడెవడో హారిణి చెప్పిందా?" ప్రశ్నించింది పరమేశ్వరి.

"మహారాణీ! నేను నిజం చెపితే నా పీక మీద కత్తి పడ్తుంది."


"నా రక్షణ వుందని హామీ యిస్తున్నాను."

"మీ తదనంతరం మా కుటుంబాన్నంతా సర్వ నాశనం చేస్తాడు."

"అందుకా భయపడి నిజం చెప్పనంటున్నారు?"

"నాది సనాతన ధర్మమార్గం. నా బ్రతుకంతా భగవంతునికి అర్పితం. నా భగవంతుడు సత్యస్వరూపుడు. నా నిజానికి ఆధారం ఒక్క హారిణి మాత్రమే. ఆమె ప్రస్తుతం పిచ్చిది. నా నిజానికి సాక్ష్యాధారాలతో ఋజువు చెయ్యమంటే చెయ్యలేను."

"నాకు నిజం తెలిస్తే చాలు. ఆధారాలు అక్కర్లేదు". అంది మహారాణి.



"నిజం కప్పడానికి శూద్రుని వేషం వేసిన రాకుమారుడు."

"నేనూ రాజ వంశం వాడని విన్నాను. కానీ యెవడు వాడు?"

"ఎవడా?"

"సందేహించకండి."

"యువరాజు గోవిందులవారు"

కరడుగట్టిన కళ్ళప్పచెప్పి చూస్తున్నది పరమేశ్వరీదేవి. కోకసుడు తలదించే-

"చాళుక్య విష్ణువర్ధనుని ఓడించిన వీరుడు-ఆ గోవిందుడు-మా భావి రాజ్యాధి నేత! 'ప్రభుత వర్ష', 'విక్రమావలోక' వంటి బిరుదులతో విరాజిల్లబోయే మహా రాజాధిరాజు."

ఇలా అన్న కోకసుని గొంతులో జుగుప్స విషం మండినట్టు మండింది. ఇంచుమించు శవమైన మహారాణి పొంగిన దుఃఖంతో పరుపుమీద పొర్లి పొర్లి యేడుస్తూ-

"ఏ రాజబంధువో ఈ అఘాయిత్యం చేసాడనుకున్నాను. ఇలాంటి కొడుకును కన్నందుకు తల్లిగా పొట్టను కోసుకుంటున్నాను. ఈ బిడ్డకు నా చనుబాలిచ్చి పెంచినందుకు నా శరీరమంతా విషపూరితమైపోయింది. ఒక అనాథ యిలా మానం కోల్పోయినందుకు ఈ రాజ్యపు మహారాణిగా నా మానమే పోయింది..." ఇంకా మాటలు రాలేదు. వెక్కి వెక్కి ఏడుస్తూ పరితపిస్తుంటే అంతవరకు ప్రక్క గదిలో వింటున్న మహా రాజాధిరాజు గబగబ వచ్చాడు. దగ్గరకు వచ్చిన రెండో కోడలు శీలభట్టారిక ప్రక్కకు తప్పుకుంది.

కాసేపు నిశ్శబ్దం. ఎవరూ ఓదార్చకుండానే నిశ్శబ్దమే ఆమెను ఓదార్చినట్లుంది. గబగబ లేచి కూర్చొని కృష్ణరాజుకి పాదాభివందనం చేసి-

"నా రోగం ఎగిరిపోయింది. మీ రాజ వైద్యులు, జ్యోతిష్యులు, నిజం చెప్పే ధైర్యం లేని మీ మంత్రి సామంతులు కాదు నా రోగాన్ని కుదిర్చింది. మనిషి చెప్పిన నిజం. దేవుని నిజం యొక్క నీడని పోల్చుకున్న మహా శిల్పి యితను. అతను నిజం చెప్పి నాకు దేవుని వేపు దారి చూపించాడు. మీరు నిశ్చింతగా వుండొచ్చు" అని భర్తను సాగనంపింది. తిరిగి వచ్చిన మహారాణితో "అమ్మా! శలవా..." అన్నాడు మహాశిల్పి.

"నిర్భయంగా నిజాన్ని రక్షించిన యోధుడవు. నీ భార్య అనాథకు ఆశ్రయం యిచ్చి కరుణతో సేవ చేస్తున్న మహా సాధ్వి. మీరిద్దరూ నా కంటికి ఆది దంపతుల్లా కనిపిస్తున్నారు. ఒక్కసారి నా పూజగదిలోనికి వస్తారా?"

ముందుగా నడుస్తుంటే ఆమె వెంట యిద్దరూ వెళ్ళారు. మహారాణి గుణవతి పాదాలకు పసుపు రాయబోతే-

"అమ్మా! మహారాణీ మన్నించమ్మా...మీ పాదాలు తాకనలసినదాన్ని" అని గుణవతి వారించితే వినిపించుకోకుండా మహారాణి ఆమె పాదాలకు పసుపు రాసింది. వాళ్ళ యెదరగా నిల్చొని యిద్దరి చేతుల్లో పువ్వులు, పళ్ళు, తాంబూలం పెట్టి-

"నిజాన్ని మీరిద్దరూ నిలబెట్టారు. మీరుభయులు దైవాంశ సంభూతులు. మిమ్మల్ని కలిసాక నా శరీరారోగ్యం లభించింది. నా మనసును ఆరోగ్యపరచే వరం తరవాత కోరుకుంటాను" అంటూ వారిద్దర్నీ వుచితంగా సత్కరించి సాగనంపింది.

☆☆☆☆

కోకస దంపతులను సాగనంప పరమేశ్వరిదేవి మళ్ళీ మంచం యెక్కింది. ఒక్క చిన్న కోడలు శీలాదేవి తప్పించి యింకెవర్నీ రాకుండా చూడమంది. అదీ అవసరమైతేనే. తలుపులువేసి ఒంటరిగా యేడ్చుకున్నది. ఆ యేడుపులో—

"మా వంశంలో దంతిదుర్గ మహారాజు ఉజ్జయినీలో హిరణ్య గర్భదానం చేశాడే— రథ సప్తమినాడు తన బరువు బంగారంతో తులా పురుష దానం చేశాడు.

నా భర్త యెందరికో భూ దానాలు చేశారు. వేద పాఠశాలలు స్థాపించి నిత్య వేద పురాణ పఠనం చెయ్యిస్తున్నారు. ఎన్నెన్నో అన్నదానాలు చేశారు. భక్తితో అంతా శివార్పితమనే మా వంశంలో విషయ వాంఛతో కామాన్నీ క్రోధాన్నీ పెంచుకుని బుద్ధిని కోల్పోయిన యీ కొడుకెలా పుట్టాడు? భగవంతుని స్వరూపం బుద్ధి అని గీతా ప్రవచనం కదా! ఆయన తేజోభావాన్ని ఆ బుద్ధితో పొందనివాడు రాజై యెలా పాలించగలడు?"

తూర్పు తీరం నుంచి పశ్చిమ తీరం వరకు, వింధ్య పర్వతాల నించి దక్షిణాది వరకు అల్లుకున్న రాష్ట్రకూట రాజాధిరాజు పరిపాలనలో వ్యాపారం, వ్యవసాయం, వృత్తి పన్నుల సమాజాలు వృద్ధిపొంది సుభిక్షంగా ప్రజలున్నారు. సుభిక్షంగా వున్న ప్రజ ధర్మ మార్గంతో యేలే రాజు లేకపోతే యీ సంపత్తి పెడదారుల్లో నెచ్చించబడి సంఘానికి హాని జరుగుతుంది.

ఇలా ఎన్నెన్నో విధాల పరమేశ్వరీదేవి విషాదంలో పడి ఆ రాత్రంతా కలత నిద్దర చెందింది. తెల్లారుఝామున లేచి తలంటుకుని స్నానం చేసి పసుపు కుంకుమతో కళకళ్లాడుతూ పూజా మందిరంలోకి వెళ్లింది. పూజా మందిరం చుట్టూ కలయజూసింది. ఒకప్రక్క శివ, విష్ణు, దుర్గ, గణేశ, సూర్యుల విగ్రహాలు. ఇంకోప్రక్క శివ పురాణంలో ఘట్టాలు, అర్ధనారీశ్వరుడు, అంధకాసురుని వధను చూపించే చిత్రాలు. కిరాతకునిగా శివుని పుట్టుక. ఇంకోప్రక్క రావణాసురుడు జటాయువుతో యుద్ధం, లక్ష్మీ సరస్వతులు. మరోప్రక్క మహాభారత యుద్ధ ఘట్టాలు - ఆ మధ్యలో ఒక అపూర్వ శిల్పం- గీతోపదేశం. ఆ క్రింద పెద్దక్షరాలతో.

"ఏకం సద్విప్ర బహుధావదంతి" అని రాసి వుంది.

"ప్రభూ! ఎన్నో పేర్లున్నా ఉన్నది నీ వొక్కడివే. నీమీద భక్తితో నేను బలం పుంజుకుంటున్నాను" అంటూ సాష్టాంగపడి జగాన్నే మరచింది. తెలివి తెచ్చుకున్నాక ప్రక్కనే కృష్ణరాజు కూర్చొని వున్నాడు.

"ఆ బొమ్మ ఎదురుగా ఆత్మ సమర్పణ యింతసేపు చేశావు. నీ సంతాపం పోయిందా?" అన్నాడు మహారాజు.

"అది బొమ్మా? కాదుకాదు. అన్ని కాలాల్లోనూ నిత్యం కొట్టుకునే కాలమానం అనే దేవుని హృదయం అది. నా మనస్సులో బాధను నివారించడానికి ఆ దేవుడు నా మనసులో పోసిన అమృత వాక్కులు వినపడలేదా? వినండి..." అంటూ చేతులు జోడించి.

"పుట్టిన వాకు మరణం తప్పదు. మరణించే వాకు పుట్టుక తప్పదు. అందుకే కర్మ చేసి పుణ్యం సంపాదించమంటోందా వాక్కు."

"మనసు నిశ్చలత కోసం అభ్యాసం చెయ్యమంటున్నాడు. వినపడలేదా?"

"యదార్థం తెలుసుకున్నవాడు కోటికి ఒకడు. ఆ కోటిలో నేను ఒక్కరినైతే నా జీవితం సార్థకమే! దేవా!



నీ మాయా

శక్తి నాలో చా


ప్పించావు. నా జ్ఞా

నేంద్రియాలతో నీ శక్తిని తాకనీ - తెలుసుకోనీ - అందుకే దేవా! ఈ ఆపదలో నీకు శరణు జొచ్చి నా జీవితం సులభసాధ్యం చేసుకుటున్నాను." ఆమె అన్న యీ మాటలన్నీ విన్నాక-

"ఇంత వినీ యింత తెలుసుకుని నువ్వు ఈ పరిస్థితిలో యేం చెయ్యడానికి ఆలోచిస్తున్నావ్?" అన్నాడు మహారాజు.

"ఏమిటా?" అంటూ పూజా మందిరం చుట్టూ చూసి ఒకసారి ప్రదక్షిణ చేసి, ఆ గీతోపదేశం చేస్తున్న శ్రీకృష్ణ భగవానుని యెదురుగా చేతులు జోడించి—

"ఓ దేవా! జీవులంతా గాలిలో దీపాలే. ఈ దీపం నీ యెదురుగా వెలిగినంత కాలం ఆ గాలికి అడ్డుగా, నీ చేయిని పెట్టావు - నాలాంటి సామాన్యులు కోసం. అందుకే "నన్నే ధ్యానించు. నీ యోగ క్షేమాలు చూసుకుంటాను. భక్తితో నేనిచ్చే పత్రం, పువ్వు, ఫలం, నీరు ప్రీతితో స్వీకరిస్తా" నన్నావు. "అయితే నేను చేయగలిగిందేదో చెప్పు?" అన్నాడు మహారాజు.



"దుష్ట శిక్షణ - శిష్ట రక్షణ చెయ్యలేరు కాబట్టి రెండో చేతనైన పని చేసి దేవుని యెరిగిన వానిగా ముక్తి పొందండి" అంది పరమేశ్వరీ దేవి.

"అదేమిటి?"

"ప్రపంచంలో యిప్పటికి లేనిది, ఇక ముందు రానిది- ఒక మహోన్నతమైన దేవాలయం

"ఎక్కడ కట్టించమంటావ్?"

"ఏ ప్రదేశాన్నయితే మీ సుపుత్రుడు పాప భూయిష్టం చేశాడో, ఆ ప్రదేశంలోనే యీ దైవ కార్యం తలపెట్టి ఆ పాపాన్ని నిత్యం కడగండి."

"నీ కోరిక కొనసాగించాలంటే ప్రజాహిత కార్యాలకు నేను మిగిల్చేది వుండదు. అంత ఖర్చు ఒక్క దేవాలయంలో పెట్టలేను. దానికన్నా అవసరమైన ఖర్చులెన్నో వున్నాయి. సైన్యంలో సరైన అశ్వాలు లేవు. కొత్త అస్త్రాలను సమకూర్చుకోవాలి. మతం పేరిట యింత డబ్బు వెచ్చించలేను" నిష్కర్షగా రాజు చెప్పాడు.

"మతం మనిషిని సన్మార్గంలో పెట్టి దేవుని వేపు నడిపించే వాహనం. ఎవరి వూహకు తగ్గట్టు వాళ్లకు దేవుడు కనిపిస్తాడు. ఇంతవరకు కనిపించని దేవుళ్లా ఆకారాల కూడలిగా యీ దేవాలయం వర్ధిల్లాలి."

"రాజుగా నా మతం మనిషిని బ్రతికించడం. మనిషిని బ్రతికించి కావలసిన తిండి, బట్ట, నివాసం సమకూర్చి ఉత్పత్తికి దోహదం కలుగజెయ్యాలి. ఇది నా ధర్మం. ఇది దాటితే గడి తప్పానన్నమాట."

"నిజమే మనిషి బ్రతకడానికి అన్నం కావాలి. అన్నం పొందడానికి కృషి కావాలి. మనిషి మనిషిగా బ్రతకడానికి మనసుకు మేత కూడా కావాలి. అది పొందడానికి మనసుకు కృషి కావాలి. ఈ కృషి కోసమే యీ దేవాలయం అవసరం!" అంది.

"ఆలయం ప్రజలకు అవసరమంటున్నావు. వజ్రాయన బౌద్ధ సనాతన ధర్మంలో చోటుచేసుకున్నయ్. భుక్తి ప్రధానం చేసి ముక్తి పొందవచ్చునన్న నమ్మకం సామాన్య ప్రజల్లో అప్పుడే బాగా చొచ్చుకుపోయింది. దేవాలయమే ప్రధాన ముక్తిధామమని, భక్తితో శివార్పితమన్నవాళ్లు తగ్గిపోతున్నారు."

"మీ మహా సామ్రాజ్యంలో, కోకొల్లలుగా సృష్టించిన డబ్బుతో విలువలను, రీతులను, నమ్మకాలను సృష్టించి, జీవితాన్ని సుసంపన్నం చెయ్యకపోతే ఆ డబ్బు ప్రయోజనం శూన్యం. ఆలోచించండి" అంటూ లేచిపోయి పూజ గది నుంచి బయటికి వచ్చింది.

☆☆☆☆

రాష్ట్రకూట సామ్రాజ్య ప్రజలంతా మహారాణి పరమేశ్వరీదేవి పట్టిన దీక్ష గురించే మాటాడుకుంటున్నారు.

"కైలాస దేవాలయం నమూనా చూసేవరకూ ఆమె నిరాహార దీక్ష వదలదట!"

"అసలు అంత అపురూపమైన దేవాలయం అవసరమేముంది? ఆమే ఓ దేవాలయంలా వుంటే!"

"ఆమె తలపే ప్రజల్లో పవిత్రత, ప్రగతి, నైతిక బలాన్ని సృష్టిస్తుంటే యింకో దేవత అవసరం యేముంది?"

"ఆమె నిత్యం కాదని ఆమెకు తెలుసు. ఆమె నిత్య సత్యంగా వెలుగొందడానికి తరతరాలు ఆరాధించే దీపంగా యీ దేవాలయం యెంత ఖర్చయినా వుండవలసిందే!"

"అసలు మహారాజుకు యిష్టమే. వయసు మళ్లినవాడు కదా! యువరాజు గోవిందుడంటే కాస్త పక్క బెదురు?"

"యువరాజు వద్దంటాడా?"

"యువరాజుకు సనాతన ధర్మం మీద నమ్మకం లేదు. తాంత్రిక శక్తుల మీదకు మనసు పోతోంది. ఎలాగైనా దేశం సుభిక్షంగా వుండాలని వర్తక వ్యాపారాలలోను కూడా దోపిడి ప్రారంభమైంది. ధనంతో మదం, మదంతో మద్యం, మద్యంతో భోగలాలసతను రెచ్చగొడుతున్నాడు"

"ముసలి మహారాజు, మహారాణి కొడుకు చేసిన ఘోర తప్పిదానికి శిక్షించే శక్తి లేక కుమిలిపోతున్నారు. నిజానికి ఆ తల్లి నిరాహార దీక్ష రాష్ట్రకూట సామ్రాజ్యంలో ఐశ్వర్యం పేరిట జరిగే అవినీతికి సవాలు మాత్రమే. ప్రజల్లారా కళ్ళు తెరవండి అన్న ఆర్తనాదం అది"

ఇలా వచ్చిన యెన్నెన్నో వ్యాఖ్యానాలను విని కోకసుడు రాజాంతఃపురానికి వచ్చాడు. పూజామందిరంలో వున్న పరమేశ్వరీదేవి పిలుపు వచ్చింది. ఇతని రాకకోసమే ఆతృతగా యెదురు చూస్తున్నట్లు కనిపించింది. మహారాజు కూడా పూజామందిరంలో వున్నాడు.

పూజామందిరంలో కాలు పెట్టిన కోకసుడు తొలిసారి సరిగ్గా మందిరాన్ని


చూస్తున్నట్లు పరిశీలనగా చూస్తున్నాడు.

"అంత పరిశీలనగా ప్రధాన శిల్పి చూస్తుంటే విగ్రహాల్లో యేదైనా పొరపాటు వుందేమోననే అనుమానం కలుగుతోంది!"

కోకసుడు బదులుచెప్పకుండా యింకా చూస్తున్నాడు. ఆ ముఖ భంగిమలను బట్టి అతని బుద్ధిలో యేదో ఒక బ్రహ్మాండమైన వెలుగుతో ఒక ఆలోచన మెరిసిపోతున్నట్లుంది.

"ఇన్ని విగ్రహాలెందుకు? ఇన్ని రూపాలను కొలవడమెందుకని కోకసుడు సంశయపడ్తున్నాడేమో? శివభక్తులకు శివుని రూపం చాలదా?" అన్నాడు మహారాజు పరమేశ్వరి వేపు చూస్తూ.

"ఇన్ని రూపాలెందుకా? మాయచే సృష్టింపబడ్డాను కాబట్టి నాలో అవివేకం, తప్పు చేయుటం, బలహీనత, వేదన, అసౌఖ్యం - ఇలా ఎన్నో అవకతవకలు వున్నాయ్.
నీటిలాంటి పల్చనైన నా మనసులో వివిధ రూపాలలో నున్న దేవుని యే ప్రతిబింబం కదలినా నా అవివేకం పోయి వివేకవంతురాలనుకాగలను. నా తప్పు తెలుసుకుని కరుణించమని ప్రార్థించగలను. నా బలహీనత తెలుసుకుని అతని బలాన్ని కాస్త ప్రసాదించమనగలను. ఆవేదనను తట్టుకునే ఓర్పు, అసౌఖ్యాన్ని పోగొట్టే సుఖాన్ని పొందగలను. ఏ నిజమైనా దేవుని నిజంలో భాగమంటారు




పెద్దలు. అందులో యిసుక రేణువంత నిజం మనలను కష్టాలనించి రక్షించినట్లు దేవుని యిన్ని రూపాల్లో యే రూపం తాలూకు కాలిగోరు మనసులో నిల్చినా నా సత్ ప్రవర్తనకు దారి చూపుతుంది-అందుకే యిన్ని విగ్రహాలు, యిన్ని రూపాలు!"

మహారాణి యింత పెద్ద సమాధానం మహారాజు అజ్ఞానాన్ని యెత్తి పొడిచినట్లున్నా ప్రధాన శిల్పి కోకసుడు ఆవేశంతో-

"అమ్మా! మహారాణీ! ఈ పూజగది చూడగానే నాలో ఒక అఖండ జ్యోతి ఆవరించి నన్ను కార్యోన్ముఖుడ్ని చేస్తోంది. శిల్పిగా నా చేతిలో వున్నది ధ్యాస. నా తండ్రి నేర్పిన విద్యకు నేను నిత్యం అభ్యాసం చేసి మెరుగులు దిద్దుకుంటున్నాను. పూజామందిరంలో నాకో దృష్టి, శ్రుతి గోచరమైనా, ఆత్మపరమైన ఆనందంతో స్మృతిపథంలో నిలిచిపోయే ఒక అపూర్వమైన దేవాలయం సృష్టించగలను."

"అందులోని శిల్పాలు యెలా వుంటాయ్" అన్నాడు మహారాజు.

"ఈ పూజామందిరానికి రాగానే నాలో భక్తితో పాటు నా కర్తవ్యం గుర్తుకొచ్చింది. దానికి కారణం వివిధ దైవ స్వరూపాలు. ఈ పూజామందిరమే నా ఆలయానికి నమూనా! ఇక్కడ ఏయే దేముళ్ళున్నారో నేను నిర్మించే కైలాస దేవాలయంలో వాళ్ళంతా వుంటారు."

"రాతి రూపాలతోనా?" అన్నాడు మహారాజు.

ఈ ప్రశ్నలోని వెటకారం గ్రహించినట్లు కోకసుడు నెమ్మదిగానే-


"ఈ పూజామందిరంలో నాలో జ్యోతి వెలిగింది. అది సృష్టించిన వూహాలను ప్రాణంతో కదిలే బొమ్మలుగా ఆలయంలో సృష్టించి నా మతానికి వున్న పునాదులను మరింత పటిష్ఠ పరుస్తాను. ఈ బొమ్మలను చూసి నా తరువాతి తరాలవాళ్ళు బహుశః మనకన్నా విస్తృతమైనవీ, నిజమైన భావాలను సృష్టించు కుంటారేమో?"

కోకసుని మాటలకు తృప్తిచెందిన మహారాణి ప్రసన్నతతో "అంతర్యామి ఆదేశాలను పాటిస్తున్న ఆత్మగలవాడవు. కొండను దొలచి అంతర్యామి నిర్దేశానపు నమూనాలను సృష్టించగలవు. కానీ, మహారాజులు పుణ్యకార్యం కోసం డబ్బు ఖర్చు పెట్టలేనంటున్నారు"

"మీరు నిరాహార దీక్ష విరమిస్తేగానీ రాజ్యమంతా నిద్దరపోదు. ప్రజలు అప్పుడే ప్రార్థనలు చేస్తున్నారు. ప్రకృతి తల్లి, దేవుడు, తండ్రి అని గీతావాక్యం. కానీ యీరాజ్యానికి తల్లి మీరు. మిమ్మల్ని బలవంతంగా కోల్పోయే అజ్ఞానం కాదు మాది. అందుకే కైలాస దేవాలయాన్ని నా శిష్యులతో వచ్చి నిర్మిస్తానని హామీ ఇస్తున్నాను. ఈ దైవకార్యం చెయ్యగలిగే అదృష్టవంతుడ్ని నేను."

"ఇది పదేళ్ళ సృష్టి కాదు, పది వేల వరహాలతో కాదు. మీ క్రింద ఖర్చు తక్కువ కాదు" అన్నాడు రాజు.

"మాకేం వరహాలివ్వడు. మా కుటుంబాలకు తిండి పెట్టండి. మూడు




పూటలా తిండి పెట్టలేకపోతే ఒక్కపూట పెట్టండి-చాలు. కైలాస దేవాలయం నమూనా త్వరలో తమ యెదురుగా పెట్తాను. అమ్మా! మీరు నిరాహార దీక్ష విరమించండి" నమస్కరిస్తూ బతిమాలాడు కోకసుడు.

పరమేశ్వరీదేవి మహారాజువేపు చూసింది. అతను చాలా సందిగ్ధావస్థలో పడ్డాడని పోల్చుకున్న ఆమె-

"ఒక మహాశిల్పి అతని పరిజనం దైవకార్యం కోసం చేసే త్యాగంలో ఒక వీసమెత్తు మహారాజు వెయ్యడానికి సంశయిస్తున్నారు"!

"ముందు నమూనా చూడనీ" అన్నాడు మహారాజు.

☆☆☆☆

ఎంత వేగిరం నమూనా తయారైతే అంత వేగం మహారాణి నిరాహార దీక్షను విరమింప జేయవచ్చని కోకసుడు యింటికి పోయి నిద్రాహారాలను లెక్క చెయ్యక ఆలోచిస్తున్నాడు. ఆతృత మనసులో అల్లుకోవటం వలన ఆలోచన కుంటుపడింది. తెలతెలవారుఝామున టక్ టక్ శబ్దం వినిపించగానే మోగన్ను నిద్దరలోనున్న కోకసుడు తెలివి తెచ్చుకుని చూసాడు. పెరట నున్న యెన్నో నల్లని రాళ్ళను హారిణి ఒక్కర్తే ఒక వులి పట్టుకుని సుత్తితో కొట్తోంది. ఆమె దగ్గరగా వెళ్తే ఆమె చేస్తున్న పని ఆపుతుందని కిటికీగుండా అలా చూస్తున్నాడు. ఉషస్సు కదలిపోయి తొలి వెలుగు ఆమె చెక్కుతున్న రాయిమీద పడింది. పెద్ద బండరాయి మీద

# కలలల్లే కళ్లు...

రాత్రంతా ఎంత వేదన
ఒక గోరువెచ్చటి నిశ్వాసం కోసం
ఇద్దరి నడుమ
ఎంత పెనుగులాట!
కలల ముక్కల కోసం
రాత్రంతా ఎంతెంత వెతుకులాట!

ఒక్కోసారి
ఒక్క కల కూడా
నా వైపు రాని నిరుపేదని నేను!

ఔను
అర్థాలు... అపార్థాలు రాత్రే
గుసగుసలు- రుసరుసలు రాత్రే
వెక్కి వెక్కి పడ్డం
వెక్కిళ్ళు కన్నీటి చారికలు కట్టడం రాత్రే
కారు నలుపు చీకట్లో

చిరునవ్వు పువ్వుని
వాసనతో వెతికి పట్టుకోవటం రాత్రే
కూడికలు తీసివేతలు గుణాకారాలు రాత్రే
అష్టమా ఎక్కువయ్యేది వేధించేది రాత్రే
నీ జ్ఞాపకాలు అనుక్షణికంగా సాధించేదీ రాత్రే
దినంలో తగిలిన దెబ్బలు- పెడబొబ్బలు పెట్టించేవి
రాత్రే
విరహం విలువ తెలిపేదీ- వియోగం వెక్కిరించేదీ రాత్రే

రాత్రి మనం
సత్యాల్ని కాదు- స్వప్నాల్ని కోరుకుంటాం
సగం స్వప్నంలో దొరికిన
గుండ్రని ఒక ముఖాన్ని అన్ని దిక్కులా
కొరుక్కుతింటాం రాత్రే

రాత్రి ఒక వరం నాకు
రాత్రి ఒక సువ్వరం నాకు

రాత్రి కోసం పగలంతా రెక్కలు ముక్కలు
చేసుకుంటాను

ఒళ్ళు దాచుకోకుండా
ఒక్కొక్కటే అన్నీ విప్పుకొని నగ్నంగా
నా కోసం వచ్చే రాత్రంటే
నా గదిలో గాజుల గలగలలతో ప్రవహించి
కిలకిలలాడుతూ కలల్లే వన్నెల కిన్నెరసాని!

—వి.పి.చందన్ రావు


సున్నపురాయితో ఒక నమూనా చెక్కబడి వుంది. దానిని ముట్టకుండా రెండు నేపులా వులితో పైనించి ముక్కలు వూడబీకుతోంది.

కోకసుదు ఒక్కసారి వుల్లాసంతో వురకలు వేసాడు.

"పాల సముద్రం మథించగా మథించగా చివరకు అమృతం సృష్టించబడింది. కళాకారుని మనసు ఒక పాల సముద్రం. దీన్ని మథించాలి. ఎప్పటికైనా అమృత ప్రాయమైన ఆలోచన పుట్టుంది" అని కోకసుదు నమ్మి మహారాజును కలుసుకోడానికి ప్రయాణ మయ్యాడు.

"మహారాజా! దైవ కార్యాన్ని తలపెట్టిన వాడివి. అన్ని హంగులూ సమకూర్చే వాడివి. మహారాజులవారు తలపెట్టిన కార్యానికి రూపురేఖలు దిద్దవలసిన వాడిని నేను. అందుకు నాకు సంకల్ప సిద్ధి కావాలి. నా సంకల్ప సిద్ధిపై మీకు పూర్తి విశ్వాసం కుదరాలి."

"నాకు నీపై ఆ విశ్వాసం కుదరకపోతే నీకు నమూనా తెమ్మని చెప్పను కదా! సనాతన ధర్మం యొక్క ఆత్మశక్తిని కళ్ళకు కట్టినట్లు మనసుకు హత్తినట్లు




చూపించే నీ కైలాస దేవాలయ నమూనా తెచ్చావా?" అన్నాడు రాజు ఆతృతగా.

"ప్రజల నడవడిక రాజు పాలన తీరును చెప్తుంది. అదే వారి మతం యొక్క ఆత్మశక్తిని చూపిస్తుంది. జీవితం భౌతికత్వం, కర్తృత్వం అన్నారు కదా పెద్దలు. ప్రజల్లో తిరిగి అనుభవం సంపాదించి కర్తవ్యం నిర్ణయించుకుందామా?"

"అయితే ఆలస్యం యెందుకు? ఇప్పుడే బయలుదేరుదాం."

"మీరు రాజుగా -నేను శిల్పిగా వెళ్తే మనం నిజం కనలేం, వినలేం, తెలుసుకోలేం. అంచేత మనం సామాన్య ప్రజల్లో కలిసిపోయి తెలుసుకుందాం."

రాజు దీనికి సమ్మతించాడు. ఇరువురూ మామూలు మనుషులుగా మారు వేషాలు వేసుకున్నారు. ఒకరి నొకరు చూసి నవ్వుకున్నారు. రాజు గోపకుడి పేరుతోను, కోకసుదు కుచేలుడి పేరుతోనూ బయలుదేరారు.

"మిత్రమా కుచేలా! నాదీ అన్నది ఒక మతం వున్నా, ఆ మతం యేమి చెప్పిందో తెలియని తెలివితక్కువ వాడిని నేను. నా మత సారం తెలుసుకోడానికి నివ్వెక్కడకు తీసుకువెళ్తే అక్కడకు వస్తాను" అన్నాడు మహారాజు.

"మిత్రమా గోపకా! ఇద్దరి మతాలు ఒకటైనా ఆ మతం గురించి నీకెంత తెలుసో నాకూ అంతే తెలుసు. అందుకే ఒకరి భావాలు యింకొకరి మీద రుద్ది తప్పుదారి పట్టించే అవకాశం లేదు. కానీ మన యిద్దరికీ ఒక విషయం తెలుసు. ఈ మతానికి ఒక గురువంటూ లేదు. ఎవడికి వాడే దేవుని గొంతుక వినడానికి ప్రయత్నించాడు. విన్నది జ్ఞప్తికి తెచ్చుకున్నాడు. ఆ గొంతుకలను పరోక్షంగా వినగలిగే ప్రదేశాలకు తీసుకువెళ్ళే బాధ్యత కార్యభారం వేసుకున్న నీది" అన్నాడు కోకసుదు.

గోపకుదు తిన్నగా ఎల్లోరా వేపు ప్రయాణమయ్యాడు. ఎల్లోరా ఒక రాత్రి సత్రంలో పడుకుని తెల్లవారక ముందే చలిగా వున్నా యెదరగా వున్న చెరువులో యిద్దరూ స్నానం చేశారు. వయసులో గోపకుదు పెద్ద. వణుకుతూనే శివ శివా, అంటూ శివుని ధ్యానం చేయగానే కుచేలుదు-

"నీ గొంతుక నించి దేవుని గొంతుక విన్నాను. కాబట్టి యిక్కడ మన మతమేంటో మనకు అర్థం అవుతుంద"న్నాడు.

"నివ్వు విన్న దేవుని మాటలు జ్ఞప్తికి తెచ్చుకుని చెప్తావా?" అన్నాడు గోపకుదు.

"నీ శరీరానికి బాధ కలిగినప్పుడు సర్వాంతర్యామిని నేను. నన్ను ధ్యానించు-




బాధను మరిచిపోతావు'' అన్నాడు దేముడు.

''బాధ అగ్నిలాంటిది. దానికి చల్లార్చే నీరు దేముడు. ఇది తెలుసుకో అని చెప్పేదే నా మతం అనుకుంటాను'' అన్నాడు గోపకుడు.

''మాసావా! ఇద్దరూ అజ్ఞానులైతే ఎవరికి వారు తెలుసుకునే అవకాశం యెంత వుందో?''

మాటాడుకుంటూ యిద్దరూ ఎల్లోరా కొండ గుహల వేపు వెళ్ళారు. తెలతెలవారుతోంది. ఒక గుహ ముందు నిల్చుంటే ఒక అపూర్వమైన స్వరం వినిపిస్తోంది. వేదాల్లో అందులో ఋగ్వేదంలో దేవుని ప్రసాదం- సర్వ పరిపూర్ణుడైన పరమాత్మ ఓంకారం. ఎల్ల సృష్టికి కర్త జ్ఞాన స్వరూపుడు.అజ్ఞానాన్ని పోగొట్టే ఆ తేజస్సుకు స్మరణ. గాయత్రీ మంత్రం.

''ఇదే నా మతం'' అన్నాడు గోపకుడు ఆ మంత్రం ఆగగానే. కుచేలుడు ముందుకు పోతూ గుహ ప్రాంగణంలో చెక్కిన శిల్పాల వేపు చూస్తున్నాడు. దుర్గ, విష్ణు, లక్ష్మి, శివుడు, పార్వతి అలా చూస్తుంటే గోపకుడు దగ్గరగా వచ్చాడు. అంతలో గుహలో శివ పార్వతుల చెక్కడాలున్న తూర్పు గోడ ప్రక్కనే మెల్లని స్వరం వినిపిస్తోంది. వంగి యిద్దరూ విన్నారు.

''అసతోమా సద్గమయా
తమ సోమా జ్యోతిర్గమయా
మృత్యోర్మామృతంగమయా''

''మనిషికి నిజం, వెలుతురు స్థిరము వేపు ప్రయాణం చెయ్యించేదే నా మతం'' అన్నాడు-గోపకుడు ఈ వుపనిషత్ సారం విని-

''నిజానికి ఆత్మ స్వరూపం యిచ్చిన వెలుగు నా మతం'' అన్నాడు కుచేలుడు. అలా అంటూనే యింకా ఆ గుహలో కదులుతుంటే యింకో మూల నలుగురు కలసి గీతా సారం వర్ణిస్తూ కమ్మని గొంతుతో ఒకడు జ్ఞాన యోగం శ్లోకం తరవాత శ్లోకం చదువుతూ-

''పరిత్రాణాయ సాధూనాం
వినాశాయ చ దుష్కృతాం . . . ''

''గోపకా! వేద సారం వింఛి ఉపనిషత్ సారం విని గీతా సారంకి వచ్చేసరికి మన మతం యేమిటో తెలిసిందా?'' అడిగాడు కుచేలుడు.

''మొదట పరమాత్మ ఒక్కడే. తరవాత ప్రతి వానిలో ఆత్మ స్వరూపం దాల్చి ధర్మాన్ని ప్రబోధించాడు. ఆ ధర్మాన్ని పరిరక్షించడానికి పరమాత్మ యెన్నో అవతారాలెత్తవలసి వచ్చింది. దీనిని బట్టే నాకు అర్థమైంది ప్రతి మనిషే తనకు నియోగించిన ధర్మం పాటించాలన్నది నా మతంలో ముఖ్యమైన అంశం కదా! అదేమిటా ధర్మం?''

''అది తెలుసుకోడానికే కదా మనం యిలా వచ్చాం! పద ప్రక్కనున్న గుహకు వెళ్దాం'' అన్నాడు కుచేలుడు. ఇద్దరూ మెల్లిగ్గా బాకి గుహ ద్వారం చేరుకున్నారు. రెండంతస్థుల ఆ గుహపై అంతస్థుకు వెళ్ళారు. అందులో వున్న తాండవ నృత్యం చేస్తున్న శివుని విగ్రహం వేపు కుచేలుడు చూస్తుంటే గబగబ గోపకుడు వచ్చి ''ఒకసారి దిగువకురా'' అని తీసుకుపోయాడు. దిగువ అంతస్థులో పెద్ద గదిలో చాలా మంది కూడి వున్నారు. ఆ బ్రాహ్మణులు వేదాల్లో కర్మకాండ, ఉపనిషత్తుల్లో జ్ఞానకాండ స్థూలంగా వర్ణించి తరవాత న్యాయ, వైశేషిక సాంఖ్య, యోగ, మీమాంశ; వేదాంతాది ఆరు దర్శనలేకాక కర్మ, ఉత్తర మీమాంశల గురించి కూడా స్థూలంగా వర్ణిస్తున్నారు. వాళ్ళ వాదనల్లో పిడి వాదనలు లేవు. తర్కం వుంది. నిర్ణయంగా యెవరి వాదనలు వాళ్ళు కుండ బద్దలు కొట్టినట్టు సోదాహరణంగా చెప్తున్నారు. అంతా విన్నాక గోపకుడు తన్మయుడై అన్నాడు.

''ఇదే నా మతం. సాంఖ్యకు మించిన జ్ఞానం లేదు. యోగంకు మించిన శక్తి లేదు. ఇటువంటి బ్రాహ్మణులు సత్కర్మలు చేస్తున్నారు. వీళ్ళిలా చర్చలు జరిపి వేదాంత సారాన్ని వెదజల్లడానికే దేవాలయం కట్టాలి.''

మాటాడకుండా కుచేలుడు గబగబ మెట్లు దిగిపోతున్నాడు. గోపుడు వెంటపడుతూ -

''నేనన్న మాటలు నీకు నచ్చలేదా?''

''లోకంలో దుఃఖానికి ప్రధాన కారణం దురభిప్రాయం. ఈ దురభిప్రాయం వలనే యిష్టా యిష్టాలకు లోనై, ఆచరణలో అడ్డమైన దారులు తొక్కుతారు. అందుకే పాప పుణ్యాల వలయంలో చిక్కుకుని యెన్నో జన్మ లెత్తుతారు. ఇప్పుడే గౌతమ ముని ఈ న్యాయ దర్శన సారాన్ని ఆ బ్రాహ్మణుడు చెప్పాడు కదా!''

''అవును. అందుకే యిటువంటి పుణ్యాత్ముల కోసమే దేవాలయం కట్టమంటున్నాను.''

''చీకటిలో తాడు ముక్కను చూసి పాము అని బెదరుతారు మామూలు మనుషులు. బ్రహ్మ జిజ్ఞాస పొందిన వీళ్ళకు ఆ బెదురు వుండదు. వీళ్ళకు కావలసింది దేవాలయం కాదు.''


''మరేమిటి?''

''వేదాలు, వేదాంగాలు, అరణ్యకాలు-యివన్నీ పచ్చని అడవుల్లోనో, యెత్తయిన హిమాలయాల్లోనో, నదీ తీరాల్లోనో పుద్భవించాయి. వాటిని ప్రవచించినవాళ్ళు బ్రహ్మ జిజ్ఞాసతో వెలిగిన వాళ్ళు'' అన్నాడు కుచేలుడు.

గోపకుడు మౌనంగా వెంటపడుతుంటే కుచేలుడు దక్షిణా వేపు కదులుతున్నాడు. కొంత దూరం నడిచాక-

''ఇటువేపు యెందుకు'' అన్నాడు గోపుడు.

''ఏ మతం వేరైనా ఏ రాజ ధర్మం నిర్వర్తించబట్టే యిటువేపు ఆ బౌద్ధ ఆరామాల్లో యింకా భిక్షుకులు త్రిరత్నాలను శరణు వేడుకోగలుగుతున్నారు. రా...అక్కడ మనకేం కనిపిస్తుందో, వినిపిస్తుందో'' అని కుచేలుడు విశ్వకర్మ బౌద్ధ



"ఇక్కడకు వచ్చి భక్తితో శివుని కొలవటం వలన మా తాతలకీ, తండ్రులకీ యేం వెదు  కలగలేదు. మాకూ కీడు కలగలేదు. మా గోల వినిపించుకునే మహిమగల దేవుడని యీ శివునిపై మాకా భక్తి."

ఇంకో చోట ఒక వర్తకుడు ముమ్మరంగా వ్యాపారం సాగిస్తున్నాడు. అతని తల పాగ, శరీరంపై ఆభరణాలు, బట్టలు చూడగానే బాగా డబ్బున్న వ్యాపారిలా వున్నాడు. ఇక్కడ ముత్యాల హారాలు, రతనాల కుప్పలు పెట్టి వ్యాపారమెందుకు? దేవుని భక్తితో కొలవడానికి వచ్చిన వాళ్ళ కివెందుకు?



కుచేలుని ప్రశ్నకు ఆ వ్యాపారి నవ్వి

"ఇది నా కుల ధర్మం" అన్నాడు.

"అంటే"

"మా తాత ముత్తాతలు రతనాల వ్యాపారం చేశారు, నాకో బాటను వేశారు నా పూర్వీకులు. ఆ బాటలో నడిచే విధానం నా ధర్మం"

గోపకుడూ, కుచేలుడూ యింకా ముందుకు సాగారు. ఒక జంట, అతను చాలా అందంగా మెరిసి పడిపోతున్నాడు. ఆవిడ కురూపి అనే చెప్పాలి. ఐనా అతను ఆమెకు యిచ్చే మర్యాదను చూసి యిద్దరూ ఆశ్చర్యపోయారు. ఆమె చిన్న ఆసనం వేసుకుని కూర్చుంటే అతను ఆమెకు వుపచర్య చేస్తున్నాడు. కాస్సేపు యిద్దరూ అలా చూస్తుంటే ఆ భర్త వీళ్ళదగ్గరకు వచ్చి.

"నేను మీకేమైనా సహాయం చేయగలనా?" అన్నాడు.

"మీరూ ఆమె భార్యా భర్తలు కదా?" అడిగాడు గోపకుడు.

"అవును"

"ఆమెను మీరు ఆరాధిస్తున్నట్లుంది. అలా ఆరాధనకు కారణం వినవచ్చా?"

"నాకు నచ్చిన గుణగణాలామెలో వున్నయ్. అందుకే ఆమెను మనస్ఫూర్తిగా గౌరవించగలుగుతున్నాను. ఆ గౌరవంతో ఆమెను ఆరాధిస్తున్నాను. ఆరాధించే వాళ్ళ దగ్గర నించి యేమైనా కోరుకోవచ్చుగా. ఇక బాహ్య రూపం అంటారా? ఈ నల్లని ప్రాణం లేని లింగాన్ని కొలవడానికి వచ్చాం కదా! నా భార్య నల్లగా వున్నా ప్రాణమున్న ఆరాధ్య దేవతగా చూసుకుంటున్నాను"

ఇద్దరూ అతన్ని విడిచి పెట్టి అలా తిరుగుతుండగా సంపదతో తులతూగుతూన్న ఒక వ్యక్తి రథం దిగాడు. ఇతనికేం కావాలి? బహుశః డబ్బున్నా మనశ్శాంతి లేదేమో?"

"శివుని ముందు ఏ బాధలు విన్నవించుకోడానికి వచ్చారు?" అడిగాడు కుచేలుడు.

అతడు నవ్వి "నాకు సుఖంగా బతకాలని వుంది" అన్నాడు.

"ఇప్పుడు సుఖంగా లేదన్నమాట"

"నేనలా అన్నానా? నా మతం నా యిల్లు. నా యింటిని ఎంత శుభ్రంగా వుంచుకుంటే అంత సుఖ పడ్తాను!"

"అంటే విడమర్చి చెప్పండి. మేము మా మతం గూర్చి యేమీ తెలియని మూర్ఖులం" అన్నాడు గోపకుడు.

"నా కోరికలకి నీతి లేదు. నా మతంకి వుంది. ఆ యిల్లు విడిచి పోతే నేను గజదొంగనై దోచుకుంటాను. ఇంట్లో వుంటే నీతిగా మెసలుతాను"

"అంటే కోరికలు లేకుండానా?"

"మతం చాటు కోరికలు నన్ను దొంగను చెయ్యవు. ఇంట్లో యిల్లాలులా నాకు సుఖశాంతులను కలుగ జేస్తుంది"

ఈ మాటలు యెక్కడో విన్నవే. కానీ యింత స్పష్టంగా అతను చెప్పటం వల్లన యిద్దరూ ముందుకు కదిలారు.

ఒక చోట సన్యాసి ముఖం కాంతితో మెరుస్తోంది. ఏ అడవులకో పోయి తపస్సు చేసుకోకుండా యిక్కడకెందుకు?

"నా మతం నిర్దేశించిన బాటలో నడవబట్టి నేను యింతగా మీరు మెచ్చినట్లున్నాను అన్నాడు సన్యాసి.

"అదేదో మా లాంటి మూర్ఖులకు తెలియ జెప్పండి నడుచుకుంటాం" అన్నాడు కుచేలుడు.

"ఇక్కడకు వచ్చి భక్తితో శివుని కొలవటం వలన మా తాతలకీ, తండ్రులకీ యేం వెదు  కలగలేదు. మాకూ కీడు కలగలేదు. మా గోల వినిపించుకునే మహిమగల దేవుడని యీ శివునిపై మాకా భక్తి."

ఇంకో చోట ఒక వర్తకుడు ముమ్మరంగా వ్యాపారం సాగిస్తున్నాడు. అతని తల పాగ, శరీరంపై ఆభరణాలు, బట్టలు చూడగానే బాగా డబ్బున్న వ్యాపారిలా వున్నాడు. ఇక్కడ ముత్యాల హారాలు, రతనాల కుప్పలు పెట్టే వ్యాపారమెందుకు? దేవుని భక్తితో కొలవడానికి వచ్చిన వాళ్ళ కినెందుకు?



కుచేలుని ప్రశ్నకు ఆ వ్యాపారి నవ్వి

"ఇది నా కుల ధర్మం" అన్నాడు.

"అంటే"

"మా తాత ముత్తాతలు రతనాల వ్యాపారం చేశారు, నాకో బాటను వేశారు నా పూర్వీకులు. ఆ బాటలో నడిచే విధానం నా ధర్మం"

గోపకుడూ, కుచేలుడూ యింకా ముందుకు సాగారు. ఒక జంట, అతను చాలా అందంగా మెరిసి పడిపోతున్నాడు. ఆవిడ కురూపి అనే చెప్పాలి. ఐనా అతను ఆమెకు యిచ్చే మర్యాదను చూసి యిద్దరూ ఆశ్చర్యపోయారు. ఆమె చిన్న ఆసనం వేసుకుని కూర్చుంటే అతను ఆమెకు వుపచర్య చేస్తున్నాడు. కాస్సేపు యిద్దరూ అలా చూస్తుంటే ఆ భర్త వీళ్ళదగ్గరకు వచ్చి.

"నేను మీకేమైనా సహాయం చేయగలనా?" అన్నాడు.

"మీరూ ఆమె భార్యా భర్తలు కదా?" అడిగాడు గోపకుడు.

"అవును"

"ఆమెను మీరు ఆరాధిస్తున్నట్లుంది. అలా ఆరాధనకు కారణం వినవచ్చా?"

"నాకు నచ్చిన గుణగణాలామెలో వున్నయ్. అందుకే ఆమెను మనస్ఫూర్తిగా గౌరవించగలుగుతున్నాను. ఆ గౌరవంతో ఆమెను ఆరాధిస్తున్నాను. ఆరాధించే వాళ్ళ దగ్గర నించి యేమైనా కోరుకోవచ్చుగా. ఇక బాహ్య రూపం అంటారా? ఈ నల్లని ప్రాణం లేని లింగాన్ని కొలవడానికి వచ్చాం కదా! నా భార్య నల్లగా వున్నా ప్రాణమున్న ఆరాధ్య దేవతగా చూసుకుంటున్నాను"

ఇద్దరూ అతన్ని విడిచి పెట్టి అలా తిరుగుతుండగా సంపదతో తులతూగు తూన్న ఒక వ్యక్తి రథం దిగాడు. ఇతనికేం కావాలి? బహుశః డబ్బున్నా మనశ్శాంతి లేదేమో?"

"శివుని ముందు, ఏ బాధలు విన్నవించుకోడానికి వచ్చారు?" అడిగాడు కుచేలుడు.

అతడు నవ్వి "నాకు సుఖంగా బతకాలని వుంది" అన్నాడు.

"ఇప్పుడు సుఖంగా లేదన్నమాట"

"నేనలా అన్నానా? నా మతం నా యిల్లు. నా యింటిని ఎంత శుభ్రంగా వుంచుకుంటే అంత సుఖ పడ్తాను!"

"అంటే విడమర్చి చెప్పండి. మేము మా మతం గూర్చి యేమీ తెలియని మూర్ఖులం" అన్నాడు గోపకుడు.

"నా కోరికలకి నీతి లేదు. నా మతంకి వుంది. ఆ యిల్లు విడిచి పోతే నేను గజదొంగనై దోచుకుంటాను. ఇంట్లో వుంటే నీతిగా మెసలుతాను"

"అంటే కోరికలు లేకుండానా?"

"మతం చాటు కోరికలు నన్ను దొంగను చెయ్యవు. ఇంట్లో యిల్లాలులా నాకు సుఖశాంతులను కలుగ జేస్తుంది"

ఈ మాటలు యెక్కడో విన్నవే. కానీ యింత స్పష్టంగా అతను చెప్పటం వలన యిద్దరూ ముందుకు కదిలారు.

ఒక చోట సన్యాసి ముఖం కాంతితో మెరుస్తోంది. ఏ అడవులకో పోయి తపస్సు చేసుకోకుండా యిక్కడకెందుకు?

"నా మతం నిర్దేశించిన బాటలో నడవబట్టే నేను యింతగా మీరు మెచ్చినట్లున్నాను అన్నాడు సన్యాసి.

"అదేదో మా లాంటి మూర్ఖులకు తెలియ జెప్పండి నడచుకుంటాం" అన్నాడు కుచేలుడు.

"బ్రహ్మచర్యంలో వేర్పుకున్నది గృహస్తుగా ఆచరణలో పెట్టాను. వాన ప్రస్థంలో సంఘ సేవ నా శక్తి కొలదీ చేశాను. ఇక సన్యాసంలో ఆత్మజ్ఞానంలో పరమాత్మని చూడాలన్న తపనలో వున్నాను."

"చూడగలరా?"

"ఎవరి శక్తిని బట్టి వాళ్ళు ప్రయత్నిస్తారని నా మతం నేర్పింది. ఈ జన్మలో నా ప్రయత్నం సాఫల్యం కాకపోతే మళ్ళీ జన్మలో యీ తపన యిలా కొనసాగుతుందన్న నమ్మకం కలవాడిని"

"కర్మఫలం అంటారు అది మీరు నమ్ముతారా? "

"అదే నాకు నా మతం యిచ్చిన రక్ష. ఆ నమ్మకం నన్ను నడిపిస్తోంది. అలసట జెందినప్పుడు ప్రాణవాయువై రక్షిస్తోంది. నేను సోమరిని కాదు. నా తపనతో నేను చచ్చిపోయినా బతికే వుంటాను."

చెట్టు క్రింద కూర్చొని చెట్టుకన్నా పచ్చగా చెట్టుకన్నా మిన్నగా వున్న యీ మనిషిని చూసినట్లే అంత దూరంలో తుప్ప చాటున చూసిందేమిటి?


"ఇక్కడ శివుని భక్తితో కొలవడానికి వచ్చారా? రతికేళిలో రమ్యంగా గడపడానికి వచ్చారా?" గోపకుడు అంటుంటే.

"ఒక్క జంట కాదు. ఎన్నో జంట పావురాలు" అన్నాడు కుచేలుడు.

"పావురాలా? అడవి మృగాలా?"

"పద శివుని దర్శిద్దాం" అంటూ దేవాలయం వేపు నడిచిపోయారు. చాలా రద్దీగా వుంది. చీకటి పడినా లోనికి పోడానికి చోటు దొరక లేదు. ఎలాగో ఆలయ ప్రాంగణంలోనికి వెళ్ళే సరికి తోపులాటలో చిక్కుకున్నారు. ఆ తోపు లాటలో ఆడా మగా యేకమై పోయారు.

ఆడవాళ్ళ నడుములు మొగాళ్ళు, మొగాళ్ళ నడుములు ఆడవాళ్ళు పట్టుకుని






కదిలినా చీకట్లో ఒకడి పెళ్ళాం యింకొక మొగుడి బంధాల్లో చిక్కుకపోవటం కూడా జరిగి పోయింది.

చివరికి దేవదర్శనం అయ్యింది. అప్పటికే గోపకుడు బాగా అలసి పోయాడు. ఎలాగో బయటకు వచ్చి ఒక చెట్టు క్రింద కూర్చుండి పోయారు. దేవాలయం చుట్టూ కోలాహలం వినిపిస్తోంది. భజనలతో పాటు బాజా భజంత్రులు. గుంపులు గుంపులుగా తండోప తండాలుగా ప్రజ. కేకలు, పాటలు, పకపకలు, మువ్వల సవ్వడులు, ముద్దుల వర్షాలు.

"ఇన్ని ఘోరాలిక్కడ దేముని పేరుతో జరుగుతాయని నేననుకోలేదు" అన్నాడు గోపకుడు.

దీపావళీ శుభాకాంక్షలతో...





కుచేలుడు మాటాడలేదు.

"నా రాదరికాన్ని మనసులో దుయ్యబడుతున్నావా?" అన్నాడు గోపకుడు.

"లేదు"

"ఆ కైలాస దేవాలయం కట్టే అక్కడా యిలాంటి ఘోరాలే జరుగుతాయి. ఏ దేవాలయం వద్దు" అన్నాడు గోపకుడు.

"ఇప్పుడేం ఘోరాలు జరిగిపోయాయి?" అన్నాడు విసుగ్గా కుచేలుడు.

"కళ్ళు మూసుకున్నావా మిత్రమా?"

"నీవ్వే మూసుకుని యిలా దేవాలయం వద్దంటున్నావనుకున్నాను"

"నేను కళ్ళు మూసుకున్నానా? నీవ్వా?

"ఇంత మందిని దాటుకని వెళ్ళి నీవ్వు చూపిందేమిటి?"

"శివుడ్ని"

"కాదు. శివపార్వతుల్ని'

"శివలింగాన్ని చూసి వచ్చేశాంగా!"

"లింగాన్ని భరించినది పవని వట్టం! ఆ పార్వతిని లింగంతో పాటు దర్శించావు కదా! ఇది జ్యోతిర్లింగం. అందుకే యిక్కడ యీ సృష్టి రహస్యం జరుగుతుం టుంది" అన్నాడు కుచేలుడు.

గోపకుడు యిక మాటాడకుండా చెట్టు క్రింద ఒరిగిపోయాడు.

ఇద్దరూ ఎల్లోరాలో దంతిదుర్గుడు కట్టించిన దశావతార గుహకు ఉత్తరంగా ఒక మామిడిచెట్టు క్రింద కూర్చున్నారు. ఎదురుగా నల్లని యేకశిలగా కొండ యేటవాలుగా వుంది. ఉదయపు లేత యెండ యింకా పసుపురంగును పూర్తిగా విడిచిపెట్టలేదు. చెట్టు మీద చేరిన కొంగలు యెగిరిపోతున్నాయ్. కుచేలుని చేతిలోని కుంచె కదలడానికి సిద్ధంగా వుంది.

"ఎదురుగా ఏకశిలను చూశావా?" అన్నాడు కుచేలుడు.

"ఏకశిల నుంచి ఏం దేవాలయం కట్టగలవు?"

ముందుగా పునాదులు తవ్వించు. నువ్వు శిల్పివే కాదు, రాళ్ళను పేర్చి రూపు యిచ్చిన వాడివి కూడాను" అన్నాడు గోపకుడు.

"రాళ్ళను పేర్చను. ఆ ఏకశిలను పై నుంచి దొలుస్తూ కైలాస దేవాలయం సృష్టిస్తాను!"

"ఎక్కడా ఒక్క అతుకు లేకుండా?"

"ఊ"

"నీకుగాని మతిపోయిందా?"

"ఈ ఊహను నాలో జొప్పించింది హరిణి. పిచ్చిలో రాతిని చెక్కుతూ నా మనసులో ఒక నమూనా సృష్టించింది."

"ఎలా సాధిస్తావో నీ యిష్టం."

"నిన్న శివరాత్రి ఉత్సవంలో చూసిన దృశ్యాల నుంచి మన మతస్తుల అవసరాలేవో ముందుగా అనుకుందామా?" అన్నాడు కుచేలుడు.

"వాటి అవసరం ఏముంది?"

"ఒక మాట అంటాను, కోపం రాదు కదా?"

"అను ... అను ... నేనూ, నువ్వూ ఇప్పటికీ యింకా మిత్రులమే" అన్నాడు గోపకుడు.

"నీలో భక్తి నిన్ను ఈ పనికి ప్రేరేపించడం లేదు."

"మరేమిటి?"

"కీర్తి కాంక్ష."

"అంత సులువుగా అనగలిగావెలా?"

"దంతిదుర్గుని కన్నా గొప్ప పేరుతో నిలిచిపోవాలని, ఆ మహారాజు నిర్మించిన దానికన్నా గొప్పదైన కైలాసదేవాలయం కట్టించాలని కదా నీ తాపత్రయం!"

గోపకుడు తల దించేసుకున్నాడు.

"అలా తల దించి ఆలోచించి చెప్పు. ఆలయం సృష్టింపజేస్తున్నావు. ప్రజల మతం నుంచి కోరుకున్నదేమిటి?" ప్రశ్నించాడు కుచేలుడు.

"కామం ... కామం ... రతీమన్మథ క్రీడలు" విసుగ్గా అరిచాడు గోపకుడు.

"సరిగ్గా చెప్పావు."

"ఇదేనా మన మతానికి ముఖ్యం?"

"కామం మనిషికి చర్మం లాంటిది. నువ్వు కట్టించబోయే దేవాలయంలో దేముడు కామస్వరూపుడు. అందుకే సృష్టికర్త అయ్యాడు. నేను శిల్పిని. నేనున్న సంఘానికి పనికివచ్చే శిల్పాలు సృష్టించలేకపోతే నేను శక్తిలేని చవటను, శిఖండిని. రాజుగా ప్రజలను సుఖశాంతులతో పాలించలేకపోతే నువ్వూ ఒక శిఖండివిగానే మిగులుతావు. ఏ మనిషైనా తన విద్యుక్తధర్మాన్ని ప్రజాహితవు కోసం సక్రమంగా నిర్వర్తించలేడో వాడు కామం ఎరుగని శిఖండితో సమానమే. అందుకే కామం నా మతంలో ఒక భాగం. అక్కడ నుంచి అంతా మొదలిడుతుంది."

కుచేలుని వ్యాఖ్య విని గోపకుడు అన్నాడు —

"కామం, ధర్మం గురించి మాట్లాడావు. మోక్షం సాధించడానికి తగ్గ నమూనా గీసి చూపించు. ఇక కుంచె ఒక తెల్లని గుడ్డపై కదలడం మొదలిడింది. ముందు త్రోవ. పడమటి ముఖంగా ఎదురుగా గోడకు పెద్ద గజలక్ష్మి - కమలంపై, ఏనుగు నీటిలో కదలుతున్నాయి."

"బాగుంది. కాలు పెట్టగానే కోరిక నింపిన గజలక్ష్మినా? అదృష్టంతో మొదలుపెడుతున్నావు. ఆర్థిక బలంతోనే మతాన్ని నడిపిస్తున్నావు."

"నా మతం నాకో జీవిత విధానాన్ని సృష్టించింది. కామం, ధర్మం, మోక్షం జెందడానికి సాధన డబ్బు" అని మహాభారతమే ఘోషించింది. అందుకే సంపదలను కురిపించే దేవత గజలక్ష్మి దర్శనం మొదట" అంటూ ఉత్తరానికి గోడ మీద కామదేవుని బొమ్మ - చెరుకుగడ విల్లుచేసిన మన్మధుడు, రతీదేవితో క్రీడ సలుపుతున్నట్టు గీశాడు.

"సంపద వెంటనే రతిక్రీడ."

"ఇదీ నా మతం సూచించిన జీవిత విధానమే. ప్రేమలేనిది పెన్నిధి దొరికినా ఏం లాభం?"

"ఉత్తరవేపు గోడమీద గంగా, యమునా, సరస్వతులను సృష్టిస్తున్నావు. ఈ త్రివేణిసంగమం వుద్దేశం ఏమిటి?"

"ఆరాధన."

ఇంకేమీ మాటాడకుండా నమూనా గీస్తుంటే గోపకుడు అలా చూస్తూ కూర్చున్నాడు. మధ్యాహ్నంసరికి చిత్తు నమూనా తయారైంది.

"దుర్గను కూడా సృష్టిస్తున్నావే!"

"గడి తప్పి పాపం చేసేవాళ్ళ మీద పడి చంపడానికి."

"ఒక ప్రక్కన కాలభైరవుడ్ని సృష్టించావు."

"పాపపంకిలమైన దాన్ని ధ్వంసం చెయ్యనిది మళ్ళీ సృష్టి ఎలా జరుగుతుంది? ఆ సృష్టించిన స్వచ్ఛమైన సమాజం వెంటనే కలుషితం కాకుండా నడిపే విష్ణువును కూడా చెక్కుతున్నాను."

గోపకుడు యింకా కళ్ళప్పచెప్పి చూస్తుంటే —

"ఇంకేమిటో నీ సందేహం?" అన్నాడు కుచేలుడు.

"దీన్ని కైలాస దేవాలయం అంటున్నావు కదా? ఆ కైలాసం ఎక్కడ?"

"ఇదిగో ఈ దక్షిణవేపు చూడు. నంది మండపం దాటి వెళ్తే స్తంభాలతో చైత్యం లాంటిది వస్తుంది కదా. దాని గోడకు దిగువన రావణాసురుడు. వాడు కైలాస పర్వతం ఎత్తడానికి ప్రయత్నిస్తున్నాడు. కైలాస పర్వతంపై ఎవరున్నారో చూడు! తన పాదంతో పరమశివుడు రావణుని పొగరు అణిచేస్తున్నా భయపడుతున్న పార్వతి పరమశివుని మీద విశ్వాసంతో అంటిపెట్టుకుని వుంటుంది."

ఇద్దరూ లేచారు. గోపకుడు తృప్తిపడలేదని అతని వాడిన ముఖం చెప్తోంది.

"నమూనా నచ్చలేదా?" నడుస్తూనే ప్రశ్నించాడు కుచేలుడు.

"నువ్వు వేసిన నమూనా ప్రకారం దేవాలయం తొలచడానికి నీ జీవితకాలం, నా జీవితకాలం సరిపోదు."

"దానికి విచారించడమేల? ఏలడానికి నీకు వారసుడున్నాడు. నా పని నా తరువాత జరిపించడానికి నాకూ వారసుడున్నాడు. ఇద్దరి వారసులు మనకన్నా ప్రతిభావంతులే."

"నువ్వంటున్నది నా రెండవ కుమారుడి గురించే అనుకుంటాను."

"అవును. గోవిందుడు అతితో మతిలేనివాడై పాలించలేడు. హద్దులు మీరిన వాడు గోతిలో జారిపోతాడు. నీ పనిని పూర్తిచేయగలిగినవాడు నీ రెండో కుమారుడు ధృవుడే."

"రాచరికం పెద్దవాడికి కాదని చిన్నవాడికి అప్పజెప్పలేను కదా!"

"అదేనా నీ విచారం?"

"అంతేకాదు, ఈ దేవాలయం చెక్కడానికి ఎలానో ఒకలా ధనం సమకూర్చు తాననుకో. కట్టగానే సరికాదు. దాన్ని నిత్య దీపారాధనతో నిలబెట్టగలిగే ఉపాధి వుండాలా?"

"నిన్న శివరాత్రి ఉత్సవంలో ఎవరెవర్ని చూశారు?"

"తైలాలమ్మేవాళ్ళని, చేనేతగాళ్ళను, కమ్మరులను, కుమ్మరులను, బుట్టలూ, తట్టలూ అల్లేవాళ్ళనూ; పళ్ళూ ఫలాలు అమ్మేవాళ్ళను ... ఇలా ఎన్నెన్నో వృత్తులతోనూ, పాడిపంటలూ, వ్యాపారంతో బతికేవాళ్ళను చూశాను."

"వాళ్ళ కోసమే ఈ దేవాలయం కాబట్టి, వాళ్ళే దీనికి నిత్య దీపారాధన చెయ్యగలిగే దానాలు చేస్తారు. ముక్తి, తృప్తి రెండూ పొందుతారు. భయపడకు" అన్నాడు కుచేలుడు.

ఇద్దరూ తిరుగు ప్రయాణమయ్యారు. దేవాలయం నమూనాను పరమేశ్వరీ దేవికి చూపించి వివరంగా విన్నవించగా, ఆమె సంతోషంతో "నా పూజ గదిలో నేను కొలుస్తున్న దేవతలనందర్నీ ఇమిడ్చావు. గొప్ప మోక్ష సాధనంగా ఈ దేవాలయం నిల్చిపోతుంది" అంటూ నిరాహారదీక్ష విరమించింది.

☆☆☆☆

ఒక శుభ దినాన భూమి పూజ జరిగింది. కృష్ణరాజు, పరమేశ్వరీదేవి, ధృవుడు, శీలాదేవి హాజరైనారు. గోవిందుని జాడ తెలియలేదు. ఈ పని తనకు యిష్టం లేనట్లున్నది.

వేద పండితుల ఆశీర్వచనములతో భూమి పూజ పూర్తయింది. అక్కడి శిల్పుల నుద్దేశించి ప్రధాన శిల్పి కోకసుడు రాచ పరివారం యెదరగా యిలా అన్నాడు. అనేముందు యిలా మనసులో ప్రార్థన చేశాడు:

"నాలోని ఆత్మశక్తి సర్వాంతర్యామియైన ఆ దేవదేవుని లయ విన్యాసంలో భాగమే. ఓ దేవ దేవా! నీ రాగ పరిధిలో నన్ను నాట్యం చెయ్యనియ్యి. అలా చేయగలిగితే సరియైన మార్గంలో పడి యీ దైవ కార్యాన్ని సక్రమంగా నిర్వర్తించ గలను."

ఏడువేల మంది శిల్పులు పనివారలున్న కూడలి. నిశ్శబ్దం. ఆరడుగుల కోకసుడు ఒక మహా శిల్పంలా వాళ్ళ యెదరగా నిల్చొని వున్నాడు.

"ఈనాడు మన మహారాజు మనకు ఒక గొప్ప బాధ్యతను మనమీద విశ్వాసంతో అప్పజెప్పినారు. ఈ నల్లని రాతికొండను వివిధమైన దైవస్వరూపాలుగా మార్చాలంటే మీ అందరిలో అకుంఠిత దీక్ష కావాలి. మీరు చెక్కేని దైవ స్వరూపాల అంశను పొందాలి. అప్పుడే మీ మనసుకు, ఆత్మకు పొందిక ఏర్పడి, మీరు సృష్టించిన దేవతా విగ్రహాలు కేవలం బొమ్మలుగా మిగలక ప్రాణంతో కదులుతాయి."

ఆ వేళ పొద్దు క్రుంగేవరకూ కొండను దొలుస్తున్న సమ్మెట పోట్లు వినిపిస్తూనే వున్నాయ్. పరమేశ్వరీదేవికి యీ పోటులు పరమ శివుని శివతాండవంలో తొలి కదలికల లయ విన్యాసంగానే వుంది. తిరిగి రాచ మందిరానికి వెళ్ళిపోయినా యెల్లవేళలా పూజ గదిలోనే వుండేది. రోజుకు రోజూ విషాదంలో పడి గిజగిజ కొట్టుకున్నట్టు కనపడిన యీమె వదనంలో ఒక విధమైన భక్తి భావం నిత్యం వదలకుండా వున్నది. పూజ గదిలో యిన్ని దేవతా విగ్రహాలున్నా యిప్పుడు ఒక్కడే దైవం. పరమ శివుడే ఆమె వ్యక్తిగత దైవం. ఆరాధించే దైవం. ఈ దైవం జగాన్ని యేలడానికి పనికివచ్చే అంగాలే మిగతా దైవాలు. ఏ దేవుని కొలిచినా ఆ దేవుడు పరమాత్మ అంగమే. ఇలా నిత్యం దైవస్మరణ చేస్తుంటే శ్రద్ధతో ఉపాసన చేసినట్లుంది. ఆ ఉపాసనతో ఆ దేవుని యందు మనసు నిత్యం లగ్నమై వుంటోంది.

ఐనా అప్పుడప్పుడు మనసులో క్షోభ పోనడం లేదు. ఒకనాడు రెండో కోడలు శీలాదేవికి కబురంపినది.

"గుణత్రయంలో అథమమైన తమోగుణాన్ని యింకా గోవిందుడు అంటి పెట్టుకునే వున్నాడు. నరక ద్వారాలున్నాయని మరచాడు. తల్లిగా మమకారం పోదు. మహారాణిగా కుమారున్ని శిక్షించలేనన్న బాధ నేనేదో నేరం చేశాననిపిస్తోంది. నన్నేం చెయ్యమంటావు?"

అత్తగారి మాటలు విని శీలాదేవి అన్నది "నేను చిన్నదాన్ని. మీకు చెప్పవలసిన దాన్ని కాదు. ఎవడి వికారం వాడి ప్రకృతి అంటారు. ఎవడి కర్మను వాడు అనుభవిస్తున్నప్పుడు మీరెందుకంత బాధపడాలి?"

"వాడు నా వెలుగుతున్న జీవితాన్ని అంధకారమయం చేశాడు. కన్నతల్లిగా వాడిని వాడి కర్మకు వదిలేయలేను. వాడిని యీ విషయులోలత నించి తప్పించే శక్తి కూడా లేదు. ఈ అంధకారం, దుష్టుడ్ని అలా వదిలేయడం వల్ల వచ్చిన నిరాశ నన్నో కొండచిలువలా నొక్కేస్తున్నాయ్. ఈ కొండచిలువ నన్ను మింగేస్తుంది. కోడలా! చీకటికి వెలుగు, నిరాశకు ఆశ, చావుకు ప్రాణం యెప్పుడూ సవాలు చేస్తూనే వుంటాయి. వచ్చినా నీ మీద ఆ ఆశను పెట్టుకునే పోతాను."

ఈ మాటలతో యిద్దరి కళ్ళల్లో నీళ్ళుబికాయి.

పరమేశ్వరీదేవి అప్పుడప్పుడూ రావడంతో శిల్పులలో, పనివాళ్ళలో గొప్ప ఉత్సాహం పెనవేసుకుంది. ఒకోసారి పొద్దుపోయినా వులి కదిలిన శబ్దాలు వినిపిస్తూనే వున్నాయి. పరమేశ్వరీదేవికి యీ శబ్దాలన్నీ రామ రామ రాత్రిపూట



కూడా లయబద్ధంగా వినిపిస్తున్నాయి. ఊహల్లోనూ కలల్లోనూ యీ శబ్దాలే. ఒక రాత్రి కాలభైరవుని విగ్రహం కలలో చూసి ఉదయమే దేవాలయం దొలిచే ప్రాంతానికి వెళ్తే యింకా దీర్ఘ చతురస్రాకారంగా వున్న ప్రదేశంలో పైనించి తవ్వకాలు సాగుతున్నాయి. ఉలి యింకా రాతిని ముక్కలు చేస్తోంది గానీ రూపాలు వచ్చినట్లు చెక్కడం లేదు. ముక్కలైన రాళ్ళ పోగులు బయటకు తోయడంలోనే చాలామంది నిమగ్నులై వున్నారు. మధ్యలో దేవాలయం రాతి రథంలా చెక్కడానికన్నట్టు మధ్యలో ఒక పెద్ద రాతి దిమ్మను వదిలేశారు.

ఇలా కొన్నాళ్ళకు వూహలకు ప్రాణాలొచ్చినా అక్కడ పని ఆమె వూహలంత వేగిరంగా జరగడం లేదు. ఒకోసారి ఈ కార్యం తను బ్రతికుండగా పూర్తి అయ్యే అవకాశం లేదన్న నిస్పృహతో మౌనంగా మనసులో బాధపడుతోంది. బాధను గ్రహించిన కోడలు శీలాదేవి కైలాస దేవాలయం నమూనాను చూపిస్తూ-

"ఇదిగో యిక్కడే ధ్వజ స్తంభం. ఆ ప్రక్కనే గజరాజు. భక్తితో తొండం యెత్తుతున్నాడు."

ఇలా కైలాస దేవాలయం నిజంగా చూస్తున్నట్టు చెప్తుంటే యీ కోడలిలో వున్న కళాభిరుచికి అచ్చెరువు అందేది. ఒకరి బాధను పంచుకోవడంలో ఆమె చూపిస్తున్న ప్రేమాభిమానాలు చూసి ఒకనాటి రాత్రి నిద్ర పోయేముందు-

"వేంగి దేశపు ఆడపడుచువి. అక్కడి అపూర్వమైన సేవాతత్వాన్ని ఇవ్వడమే గాని పుచ్చుకోవడం యెరగని ఆ సాంప్రదాయాన్ని తీసుకువచ్చి మా రాష్ట్రకూట వంశంలో రంగరించిపోస్తున్నావు. ఒకనాడు మహారాణివయ్యే యోగం నీలో వుంది. ఈ కైలాస దేవాలయం పూర్తి చేయించే బాధ్యత నీకు అప్పచెప్తున్నాను" అంది.

శీలాదేవి నిదానించి చూసి "యిది పెద్ద బాధ్యతే. మీరు అప్పచెప్తున్నారు కాబట్టి శిరసావహించవలసిందే" అంది.

ఆ రాత్రి నిద్రలో పరమేశ్వరీదేవి పలవరిస్తోంది. ఆ పలవరింపులో యేకధారగా యేడుపు వినిపించి, శీలాదేవి పరమేశ్వరీదేవిని నిద్రలేపింది.

"నిద్రలో యేడుస్తున్నారు... యేమైంది?"

"నేను యేడుస్తున్నానా? లేదే... ఏడుపు వింటున్నాను."

"ఎవరి యేడుపు?"

"ఈ వులి చెక్కుడు వలన వచ్చే ధ్వనులు. నాకు నిద్రలో యెవరో స్త్రీ ఆర్తనాదంలా వినిపిస్తోంది."

"మీరు అనవసరంగా బాధపడుతున్నారు. మీరు చెయ్యని తప్పుకు మీకెందుకీ ప్రాయశ్చిత్తం? బుద్ధీ కర్మానుసారిణీ అన్నారు. నా మతం కష్టం నించి బయటపడ్డానికి యిచ్చిన మంత్రం యిదొక్కటే" అంది శీలాదేవి ఒక ప్రవక్తలా.

"ఈ ఆర్తనాదం పాదుకల అని మరచిపోలేను. ఏదో అఘాయిత్యం జరిగింది. ఇంకే యిల్లాలో నా రాజ్యంలో నా కొడుకు క్రౌర్యానికి బలి అయిపోయి వుంటుంది" అంది పరమేశ్వరి భయంతో వణికే గొంతుకతో.

ప్రక్కన కోడలున్నా పరమేశ్వరీదేవికి నిద్దర పట్టలేదు. ఏవేవో ఆలోచనలు. ఒక ఆలోచన మిగతా ఆలోచనల్లా సమసిపోలేదు. తెల్లారేవరకు ఆలోచన ఆమెను తాళ్ళతో కట్టినట్లు కట్టివేసింది.

"కోకసునికి కబురంపిస్తావా?" అంది పరమేశ్వరీదేవి కోడలితో.

సాయంత్రం వరకూ కోకసుడు రాలేదు. ప్రతిష్టానపురం వెళ్ళి వారం రోజులైనా తిరిగి రాలేదు. మూడు రోజులు పోయాక గాని కోకసుని ముఖం కనబడలేదు. ఎదురుగా విచారంతో తలవంచి నిల్చున్న కోకసునితో-

"మూడు రోజుల క్రితం రాత్రి కలలో నాకు ఒక ఆర్తనాదం వినిపించింది. కోడలు లేపిన తరువాత మరి నిద్దరపట్టలేదు. ఎన్నో ఆలోచనల మధ్య ఒక్క ఆలోచన అగ్నిపర్వతంలా లేచింది. జ్యోతిష్యులు శివానందులవారు తొమ్మిది నెలల తర్వాత రమ్మన్నారు కదా... వెళ్ళావా?"

"అవసరమైతే రమ్మన్నారు."

"జబ్బు కుదరలేదా?"




"హారిణి మీరు కలగన్న రాత్రే చచ్చిపోయింది"

పరమేశ్వరీదేవి రెండు చెవులూ మూసుకుని "శివ శివా" అని ఒక్కసారి మూర్ఛపోయింది. గబగబ ఆమెను మంచం మీద వేసి ముఖంమీద నీరు చల్లినా యింకా తెలివి రాలేదు. వైద్యుని కోసం కబురువెళ్ళింది. ఈలోగా శీలాదేవి కోకసుని ప్రక్కకు పిలిచి వివరాలు తెలుసుకుని కోకసునికి కొన్ని ఆదేశాలను ఇచ్చింది. వైద్యుడు వచ్చేసరికి పరమేశ్వరీదేవి కళ్ళు విప్పింది.

☆☆☆☆

మహారాణికి మనసులో యేదో నాటిపోయింది. అది చెరపటం యెవరి సాధ్యం కాకుండా వుంది. మాటను అలంకారం చేసుకున్న యీ యిల్లాలు మూగదై పోయింది. ప్రాణాన్ని పదిలంగా పెంచుతున్న ఆహార పట్ల సంకోచపడడంతో ఆరోగ్యం దెబ్బతింది.

మహారాణి పరిస్థితిని చూసిన కోకసుడు యీ పాతరాయి మీద చేస్తున్న కొత్త కృషిని యెంత వేగిరం పూర్తి చేద్దామన్న ఆతృత పెరిగి అహోరాత్రులు కష్టపడుతున్నాడు. శిల్పులను వుద్దేశించి-

"మనం సృష్టిస్తున్న యీ దేవాలయంకీ, మనకు దక్షిణ కున్న బౌద్ధ విహారాలకు భేదం వున్నది. రెండూ వాడేవాళ్ళు మనుషులే! విహారాలు వాడే మనుషులు చావు తరవాత జీవితం గురించి తాపత్రయ పడితే, దేవాలయానికి వచ్చే మనుషులు చావు ముందు జీవితం గురించి తాపత్రయ పడతారు. ఈ విషయం గుర్తుంచుకుని మరీ మీ పనితనం చూపించండి" కోకసుడు అనగానే వెనకనే వున్న ఒక శిల్పి నిల్చొని ప్రశ్నించాడు-

"దేవాలయానికి వచ్చేవాళ్ళ తాపత్రయం దేనికి? వాళ్ళు యెందుకు జీవిస్తున్నారు?"

"ఎవరికి వారు తెలుసుకునే అవకాశం సనాతన ధర్మం కలుగజేసింది. అంటే ప్రతి మనిషికీ అవగాహన శక్తి వుందని గుర్తించిన ధర్మం యిది. మీ రెందుకు జీవిస్తున్నారో ముందు తెలుసుకుని, ఆ ఎరుకతో యెదుటి వాళ్ళ జీవితాలను అన్వేషిస్తేమీ ప్రశ్నలకు సరైన సమాధానాలు మీకే తట్తాయ్. అర్థం చేసుకుని ఆచరణలో పెట్టిన మీ కళకు నిండుతనం వస్తుంది"

ఇలా అని కోకసుడు వెళ్ళిపోయాడు. ఈ మహోన్నతమైన సృష్టికి కారకురాలైన పరమేశ్వరీదేవి యీ దేవాలయంలో తొలి పూజ చెయ్యకపోతే యీ కృషి అంతా వృధా అనుకున్నాడు. అందుకే దేవాలయం పూర్తిచేసి ప్రతిష్టించాలని తాపత్రయ పడ్తున్నాడు.

ఎందరో శిల్పులను అడుగున పీఠం చుట్టూ యేనుగులను చెక్కే పనిలో నియోగించాడు. ఆ దగ్గరలో, లోన కాలభైరవుని విగ్రహాన్ని మౌనంగా ఒక యువశిల్పి చెక్కుతున్నాడు. అతను దక్షణాదిలో పడక్కల్ లోకేశ్వర గుడిలో శిల్పాలు మలచటంలో మాంచి ప్రావీణ్యత సంపాదించాడు. మౌనాన్ని శరణ్యం చేసుకుని, గాలిని పీల్చి, నీటిని, నిమ్మరసాన్ని తాగి బ్రతుకుతున్నట్టున్నాడు. ఇతన్ని

చూస్తే యితను, భోగా రోగా యోగా అన్నట్లు మనిషి కొకలా కనిపిస్తున్నాడు. ఈ నల్లని రాళ్ళ మధ్య ఒకోసారి పొగలు చిమ్ముతున్న అగ్ని పర్వతంలానో, యింకోసారి చొచ్చుకుంటున్న సూర్యరశ్మిలానో కనిపిస్తున్నాడు.

ఏమగులను చెక్కుతున్న శిల్పులు వాళ్ళలో వాళ్ళే మాట్లాడుకుంటున్నారు.

"దేముడెలాగుంటాడు?"

"మనిషిలాగే వుంటాడు?"

"మనిషిలాగుంటే కనిపించడా?"

"నేను దేముణ్ని చూసాను"

"నేనూ చూసాను"

"నేను యెప్పుడూ చూస్తుంటాను"

"నేను అప్పుడప్పుడూ చూస్తుంటాను"

"ఎవరు? ఎలా వుంటాడు?"

"నా తండ్రి నా దేముడు"

"నా గురువు నా దేముడు"

"న్యాయంగా యేలుతున్న మన రాజాధి రాజే నాకు దేముడు"

"నను కనిపెంచిన మా తల్లి"

" నా భార్య"

"వీళ్ళందరి మీద గౌరవం లేనిది దేవుని తాకలేమన్న మాట! గౌరవించి గౌరవం పొందడానికే జీవిస్తున్నామన్నమాట"

శిల్పులు యిలా తర్జన భర్జనలు చేసుకుంటూ వుంటే, ఒకనాడు కోకసుని వెంట కృష్ణరాజు రెండవ కొడుకు ధృవుడు వచ్చాడు. ఒక రూపాన్ని సంత రించుకుంటున్న పశ్చిమ ప్రవేశ ద్వారం, నంది మండపం, ప్రధాన ఆలయం, అన్నీ దర్శించి ధ్వజస్తంభం దగ్గర ఆగాడు. అక్కడ పని చేస్తున్న శిల్పులు ధృవునికి నమస్కరించగా కోకసుడు ధృవునితో-

"మా శిల్పులకు ఒక సంశయం వచ్చింది. సర్వ శాస్త్రాలు చదివిన మీరేమంటారో విందామని వుంది"

"అడగండి?"

"అసలు మీరు దేముడున్నాడని నమ్ముతున్నారా?" కోకసుడు ప్రశ్నించాడు.

"నమ్ముతాను"

"అతని దయ కావాలా?"

"కావాలి"

"ఎలా కలుగుతుంది?"

"అహాన్ని విడిచిపెట్టాలి"

"అహాన్ని యెలా విడిచిపెట్టగలరు?"

"జ్ఞానంతో"

"జ్ఞానాన్ని యెలా సంపాదిస్తారు?'

"సత్కర్మల చేసి"

"వివరంగా చెప్పండి"

"మనిషిగా మంచి పనులు చేస్తే దైవానుగ్రహం కలుగుతుంది అని నా మతం యెంత సులువుగా చెప్పిందో?"

కోకసుడు ధృవునికి కృతజ్ఞతలు తెలిపి శిల్పుల వేపు తిరిగి "ఈ ఆలయంలో దేవుడున్నాడని నమ్మి వచ్చిన వాళ్ళందరికీ యీ సందేశం సులువుగా తట్టేనట్లు వుండాలి మీ కట్టుడి" అన్నాడు.

ఇలా వచ్చినవాళ్ళ దగ్గర నించి శిల్పులు తెలుసుకున్నదేమంటే-

ప్రజలకు తమ ధర్మాన్ని తెలిపేది మతం. ఆ మతాన్ని మనసులో నిలిపేది యీ పవిత్ర స్థలం దేవాలయం. దేవుని యందు మనస్సుంచి శ్రద్ధతో వుపాసించే భక్తులుగా మార్చుతుందీ దేవాలయం. ఈ శరీరం శాశ్వతం కాదు. ఫలాపేక్ష లేని కర్మ నాచరించితే యీ దేవాలయాన్ని తమ ఆత్మల స్వరూపంగా మిగిలిపోతుంది.



అందుకే తమ సర్వ శక్తులను రంగరించి మరీ యీ అపూర్వ సృష్టికి దోహదమిచ్చి సాగారు.

ఇంతలో ఒక సంఘటన జరిగింది. ఎవడు యీ దేవాలయం పూర్తయ్యే వరకు రాకూడదని కోకసుడనుకున్నాడో వాడే చెప్పక చెయ్యక వచ్చేసాడు. కళ గురించి యేమీ తెలియనివాడు, అన్నీ తెలిసినట్లు ఆ మాటా యీ మాటా ఆడి ముందుకు సాగుతున్నాడు. అతను నడుస్తున్నా అక్కడున్న వాళ్ళ యెదరుగా అడ్డగోడలా నిల్చున్నట్లే వున్నాడు!

"ఆ కాలభైరవుడు... అంత పెద్ద బొమ్మ లెందుకు?" అరిచాడు. అతడు కాబోయే రాష్ట్రకూట రాజాధిరాజు గోవిందుడు.

"మానవునికి నరుపెక్కువ, దృష్టి తక్కువ. ఎంత పెద్దవైతే అంతగా దృష్టి ఆనుతుంది. మరువలేదు" అన్నాడు ప్రధాన శిల్పి.

ఇంకా నడుస్తూ-

"ఎక్కడా బట్ట కప్పుకున్న స్త్రీ విగ్రహాలే. అందాన్ని బట్టబయలు చేయగల శిల్పులు లేరా?"

"ఈ శిల్పులకు అడ్డు గోడలను సృష్టించలేదు. అందుకే వీళ్ళు తమ కిచ్చిన స్వాతంత్ర్యం విలువ తెలుసుకున్నారు. ఈ విలువ తెలుసుకున్న వాళ్ళు ఏం చేసినా ఆత్మ ప్రేరణతో చేస్తారు. ఆ ప్రేరణతో చెయ్యనిదేదీ కళ కాదు"

ఇలా కోకసుడు తన వూహలతో యీ తంటాలమారికే తగవు చెప్పినట్లు చెప్పితే వినే ధర్మరాజుగా మారిపోతాడా? వేగంగా వదిలించుకుందామంటే విన రాని, కనరాని, అనరాని అవతారాలెత్తుతున్నాడు.

కాలభైరవుని విగ్రహం చెక్కుతున్న శిల్పితో ప్రక్కన శివుని విగ్రహం చెక్కుతున్న శిల్పి దగ్గరగా వచ్చి గుసగుసలతో-

"విశ్వవర్మా! అదిగో వాడే గోవిందుడు. నీ పెళ్ళాం హరిణిని చెరచినవాడు. నీ పగ తీర్చుకోడానికి యింతకన్నా అదును దొరకదు. వెనుక నించి వెళ్ళి యీ వులి వాడి తల మీద అన్ని సుత్తిపోటు వెయ్యి"

విశ్వవర్మ నల్లని గెడ్డాన్ని ఒకసారి తడుముకుంటూ, ముందుకు కదలిపోతున్న గోవిందుని వేపు చూసాడు. శరీరం ఒక్కసారి పులకరించింది. ఆ క్షణంలో యేదో చేసేద్దామన్న తీవ్రమైన, తీక్షణమైన కోర్కెను మనసులోనే అణచివేసాడు.

ఇన్నాళ్ళూ మాటాడనివాడు మాట్లాడాను.

"ఈ కాలభైరవుని చెక్కిన చేతులతో నన్ను ఒక నిండు ప్రాణాన్ని తీయమంటావా?" అడిగాడు విశ్వవర్మ.

"లేకపోతే ఆ కాలభైరవుని బొమ్మకి ప్రాణం వచ్చి చంపుతుందా?" అన్నాడా శిల్పి.


"ఆ పాపిని బలవంతంగా నా చేతితో చంపితే వాడు పుణ్యాత్ముడైపోతాడు. నేను పాపాత్ముడినైపోతాను"

"అయితే నీ పగ యెలా తీర్చుకుంటావ్?"

"ఈ చెక్కిన కాలభైరవుని విగ్రహానికి నా బాధతో ప్రాణం పోశాను. అలుడికి బలుడు అన్యాయం చేస్తే, బలుడి పొగరు అణచడానికి బ్రహ్మదేవుడున్నాడు. ఈ నమ్మకమే నన్ను మనిషిగా యింకా బ్రతకనిస్తోంది" అని తన పనిలో విశ్వవర్మ నిమగ్నుడయ్యాడు.

☆☆☆☆

కైలాస దేవాలయం ప్రజలు దర్శించేందుకు వీలుగా యింకా పని పూర్తి కాకుండానే తెరిచారు. మంగళవాద్యాలు నంది మండపంలో వాగుతున్నాయి. అరటి చెట్లు మామిడి కొమ్మలతో మండపం అలంకరించారు. నంది మండపం రెండు ప్రక్కల వున్న ఏనుగుల శిల్పాలు భక్తితో పరవశించినట్టున్నాయి. ప్రధాన ద్వారం దాటగానే భక్తులను ఆహ్వానిస్తున్నట్టు గజలక్ష్మి విగ్రహం నిలుచుంది. దక్షిణ, తూర్పు, ఉత్తర దిశల్లో వున్న కొండకోనల్లో యింకే విగ్రహాలూ చెక్కలేదు. అక్కడ రామాయణ భారత ఘట్టాలు, శివలీలలు చెక్కడానికి యింకా





ఎన్ని సంవత్సరాలో పడ్తాయి. పరమేశ్వరీదేవి రోజురోజుకూ క్షీణిస్తున్న ఆరోగ్యం చూసి యింత తొందరలో ఈ ప్రధాన దేవాలయం పని పూర్తిచేయడానికి ప్రయత్నించారు. అయినా దక్షిణ దిశలోని రావణాసురుడు కైలాస పర్వతం యెత్తే శిల్పం యింకా సరిగ్గా పూర్తికాలేదు.

దేవాలయం పశ్చిమాన వున్న ప్రవేశ ద్వారం ఎదురుగా యింకా కుప్ప కుప్పలుగా పోసిన రాతి ముక్కలున్నయ్. ఈ రాళ్ళు దేవాలయం చెక్కడానికి అవసరం లేనివి. ఉలితో కొట్టి పారేసినవి. ప్రజలు వెళ్ళడానికి ఈ రాళ్ళ కుప్పల నుంచి త్రోవ చేశారు. శ్రావణ మేఘాలు యేనాడో సమసిపోయాయి. ఉదయం పొగమంచు కరిగిపోయింది. చిన్న చిరుచలి కూడా తగ్గింది. అయినా ప్రజలు కదులుతుంటే ఈ పారేసిన రాళ్ళు చిన్న శబ్దం చేస్తున్నయ్. తడిగా వున్నయ్. ఈ మహోన్నత శిల్పాల్లో భాగం కాలేకపోయినందుకు వాటి దురదృష్టానికి ఈ రాళ్ళు ఏడుస్తున్నట్లున్నయ్.

వేద పండితులు మంగళవాద్యాలు పలికే ముందు కృష్ణరాజు అక్కడ కూడిన అపూర్వ సమూహాన్ని ఉద్దేశించి అన్నాడు—

"ప్రజల మతాన్ని వుద్ధరించడం మహారాజుగా నా బాధ్యతలలో ఒకటి. ఈ నా సనాతన ధర్మం త్యాగంకన్నా, యజ్ఞాలు చెయ్యడంకన్నా దాతృత్వం గొప్పదని చెప్పింది. ప్రజలు నన్ను చూసి దానం చేయడం వలన ఈ దేవాలయం యింత వేగిరంగా ప్రజల ప్రవేశానికి అర్హత సంపాదించుకుంది. ఈ సమయంలో ప్రధాన శిల్పి కోకసుని మాటాడమని కోరుతున్నాను."

కోకసుడు సవినయంగా అందరినీ వుద్దేశించి అన్నాడు —

"గతం శిల్పిని తయారుచేస్తుంది. వర్తమానంలో ఆ నేర్చుకున్నదానికి కొత్తను చేర్చి కళకు మెరుగులు పెడ్తాడు. దీనివలన ఈ వర్తమానం భవిష్యత్తులో గతం అయినప్పుడు మా కళ స్పష్టంగా, మరీ అర్థవంతంగా విజృంభరూపంతో గోచరిస్తుంది. ఒక చిన్న మనవి. ఏ మానవుడూ సంపూర్ణుడు కానట్టే ఏ కళా ఏదో చిన్న లోపం లేకుండా వుండదు. ఆ పరిపూర్ణత కోసం మానవుడు ప్రయత్నం చేసినట్టే ఈ కళ కూడా ప్రయత్నిస్తుంది. ఏ దాపరికం లేకుండా, ఏ లాలూచీలకు లోనుకాకుండా మా శిల్పులు తమ కళ ద్వారా పరమాత్మను అర్థం చేసుకునే ప్రయత్నమే ఈ అపూర్వ కళాఖండం. ఇక్కడ ఇది ఈ రూపంలో శాశ్వతంగా నిలవడానికి ప్రేరణ ఇచ్చిన కృష్ణరాజులవారికి, మహారాణి పరమేశ్వరీదేవికీ, మిగతా అందరికీ మా శిల్పుల తరపున కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాము."

తను కన్న కలలు ఫలించాయని పరమేశ్వరీదేవి కళ్ళు ఆనంద బాష్పాలతో చెమ్మగిల్లాయ్. ఈ దైవ కార్యం నెరవేర్చినందుకు వచ్చిన తృప్తి యెన్నాళ్లో లేదు. మళ్ళీ మంచం యెక్కింది. దీనికి కారణం ఎవరడిగినా చెప్పడం లేదు. జరిగిన సంఘటనలు ఆమె చెవులకు వద్దన్నా ఎలాగో ఆలస్యంగానైనా వెళ్ళిపోతున్నయ్. ఎవరు చెప్పారంటే యెవరికీ తెలియదంటున్నారు. బహుశః ఆమె చెవిలో ఏ అజ్ఞాత దైవాంశ నిజాన్ని ఎరుకపరుస్తుందేమో!

తనను వదలకుండా సేవ చేస్తున్న చిన్న కోడలు శీలాదేవితో కూడా మాట్లాడకుండా సైగలతో అవసరమైతేనే ఏదో అడుగుతోంది.

"ఎందుకిలాగున్నారో చెప్పితేగాని నేను నోట్లో మంచినీరైనా పొయ్యను" అని కోడలు నిరాహారదీక్ష పూనింది.

అసలు విషయం చెప్పి "నా దగ్గరే ఎందుకు దాపరికం చేశావ్?" అన్నది పరమేశ్వరీదేవి.


"ఆనాడు అసలే మూర్ఛపోయారు. ఈ విషయం చెప్తే యింకా మీ మనసు అల్లకల్లోలమై మాకు అసలే దక్కేవారు కాదు. అయినా నేను బాధ్యతను స్వీకరించాను కదా! నా మీద కూడా మీకు నమ్మకం లేదా?"


"నీ మీద నమ్మకం పోయినాడు నాకు దేవుని అనుగ్రహం మీద కూడా నమ్మకం పోతుంది."

"అలా పోయినప్పుడు సాధారణంగా జారిపడిపోతుంటారు కదా మనుషులు."

"జారిపడినా అడుగున దూది పరుపులాంటి నమ్మకం ఈ ఎముకలను విరిచేదంటారు. అదే ... నా పూర్వజన్మలో చేసిన పాపపుణ్యాల వలన ఈ జన్మలో సంక్రమించిన కర్మఫలం అనుభవిస్తున్నాననే యిన్నాళ్ళు యిలా ఈ దైవకార్యం పూర్తవడానికి బ్రతికాను."

పరమేశ్వరీదేవి ఇక మాటాడకుండా అలా చూస్తోంది. ఆ కళ్ళల్లో యిదివర




కున్న మెరుపు లేదు. సరిగ్గా నడవలేని పరిస్థితి వచ్చిందంటే అంత వయసు పండలేదే! అతి పనికిరాదని ఆహార పానీయాల్లో జాగ్రత్తగా వుంటోంది. మొయ్యగలిగే బరువు గల శరీరమే. బహుశః ఆలోచనల బరువు హెచ్చయి శరీరావయువాలను రోగంపాలు చేస్తున్నాయేమో?

ఇలా వుండగా, ఒక్కసారి విన్న వార్తతో గుండె దడ పట్టుకుంది. కన్నీరు ధారలుగా కారుతున్నయ్. అలా పరుపు మీద పడుకున్నా తుడవాలని ప్రయత్నించ లేదు. ఎవరూ ఎందుకిలా అని అడిగే ప్రశ్నే లేదు.

"దీని కోసమేనా విరసవ్రతం చేశాను?" అని తలకొట్టుకుంది.

కైలాస దేవాలయం తెరచిన తొలి శివరాత్రికి భక్తులెవరూ పూజ చేయడానికి రాలేదు. అందులో చెక్కిన శిల్పాలు చూడ్డానికే వచ్చారు. గ్రష్నేశ్వర్ శివాలయంలో జ్యోతిర్లింగాన్నే పూజ చేశారు. బలవంతాన రాజభటులు అక్కడకు వచ్చిన భక్తులను కైలాస దేవాలయంలోని లింగం దగ్గరకు తీసుకువెళ్ళినా చేతులు జోడించినవాళ్ళు లేరు.

"ఇది పుట్టిన శివలింగం కాదు. ఇది ఈ కొండరాయి నుంచి దొలిచినది. ఇది కాశీవిశ్వేశ్వరుని చూపుతో పునీతమై శివాంశ పొంది ప్రతిష్ఠించిన లింగమైనా కాదు. ఈ ఉత్తి రాయికి మహిమ ఎక్కడిది?"




ఈ మాటలన్నీ విన్న పరమేశ్వరీదేవి కళ్ళను కన్నీటి మూటలను చేసి యేడ్చింది. ఆ యేడుపు ఆగేసరికి కళ్ళు మసకలై మూసుకుంది. ఆ మూసుకున్న కళ్ళ యెదట ఒక విగ్రహం నిల్చుంది. అదెవరో కాదు. తనే. ఒక్క అంశ అయిన నరుడూ-నారాయణుడు వేరైనట్టు నారాయణుడంత పవిత్రంగా వున్న ఆమె యింకో రూపు అది.

"నువ్వెందుకు కైలాస ఆలయం కట్టించావ్?"

"నా కొడుకు పాపం చేశాడు. ఆ పాపపరిహారార్థం."

"ఫలితం అనుభవించవిది పాపం ఈ ప్రజల డబ్బుతో కడగాలని చూశావే! ఫలం అపేక్షించి నువ్వు చేసిన ఈ పని పవిత్రంగా పూజింపబడుతుందని అనుకుని ఎంత అవివేకివయ్యావ్? ఇంకా నాతో పూర్తి నిజం చెప్పలేదు. చెప్పు. మరి దేనికీ కైలాస దేవాలయం కట్టించాలని పట్టుపట్టావ్?"

"నా భర్త చాళుక్యులు, గంగులుతో యుద్ధాలు చేస్తూ వుత్తి యిహలోక కీర్తికే ప్రాకులాడుతుంటే - అతని మనసును ఈ దైవ కార్యానికి తిప్పి పరలోక కీర్తి పొందుతారని ..."

ఎదురుగా నిల్చున్న ఆమె ప్రతిరూపులో తన రూపు అగ్నిజ్వాలల నుంచి మెగురుతూ కలిసిపోయింది.

పరమేశ్వరీదేవి ఒక భయంకర దృశ్యం చూసి గజగజ వణికిపోయినట్టు వణికిపోతూ కళ్ళు తెరిచింది.

☆☆☆☆

పరమేశ్వరీదేవి గాఢ నిద్రలో వుండగానే వూపిరి శాశ్వతంగా విడిచిపెట్టింది. ప్రక్కనున్న వారితోనైనా యేదీ చెప్పకుండా పోయింది. ఇన్ని సంవత్సరాలు తన కష్ట సుఖాల్లో భాగస్వామియైన భార్య పోగానే కృష్ణరాజుకు కాళ్ళు, చేతులాడలేదు. ఉపవాసాలుచేసి ఈ వూహల వూబినించి బయటపడే వుపాయమైనా ఆలోచించ లేకపోయాడు. యెదలోని విచారం కత్తిరించేస్తోంది. ఎదురుగా అద్దం వుంటే వెక్కిరించుకోబుద్ధి పుట్టున్నట్లుందతని జీవితం. కాటివేపు కాలు చాపుతున్నావని పించి కోకసునికి కబురంపాడు. ఏకాంతంగా కోకసుని కూర్చోబెట్టి

"కోకసా! నా జీవితంలో ఈ క్షణంలో ఈ మలుపు దగ్గర నిల్చొని వెనుకకు చూస్తే నా కంటికి నా చేష్టలవలన లోకానికి జరిగిన అపకారపు మంటలే కనిపిస్తున్నాయి. గోపకుడుగా నీతో గడిపిన కొద్ది రోజులే నా జీవితంలో మెరుస్తున్నాయ్. మళ్ళీ అదే రూపులతో మనం వెళ్తేగానీ ఈ అల్లకల్లోలం నించి బయటపడలేను."

"ఇంత మంది జ్ఞానులు మీ కొలువులో వుండగా ప్రభువులకు నా మీదనే ఈ దయారసం యెందుకు ప్రసరించిందో" అన్నాడు కోకసుడు సవినయంగా.

"ఎందుకా? నీకు బండరాయైన కొండ చరియను అందజేశాను. దానిని దేవతా విగ్రహాలుగా చెక్కించినావు. నీ జీవితాన్ని కట్టుబాట్లతో నడిపి మనసుని, ఆత్మనూ పొందిక చేసి దేవుని దృష్టిని పొందావు. నీకన్నా జ్ఞాని యింకెవరుంటారు?"

మళ్ళీ యిద్దరూ గోపకుడు-కుచేలునిగా ప్రజల్లో పడ్డారు. ఇదివరకు దైవ కార్యం మీద కైలాస దేవాలయం నమూనా తయారుచెయ్యడానికి తీర్థ యాత్రలు చేశారు.

కొంత దూరం గోపకుడు-కుచేలుడు నడిచారు. ఊరు శివార్లలోనికి వచ్చేసరికి గోపకునికి ఆయాసం వచ్చింది. ఇదివరలా తిరిగినట్లు తిరగలేమని నిస్త్రాణగా కూర్చుండిపోయాడు. కుచేలుడు పరిచర్యలు చేశాక గోపకుడు కాస్త నిదానంగా వూపిరి తీసాడు. దగ్గరలో కుమ్మరి బంకమన్ను కలుపుతున్నాడు. కోకసుడు అటువేపు చూస్తుంటే-

"మిత్రమా! ఏం చూస్తున్నావ్ ఆ మట్టిలో" అడిగాడు గోపకుడు.

"కాస్త దగ్గరగా జరిగితేగానీ యిక్కడి ఈ జగన్నాటకం మనకు అర్థం కాదు" అంటూ యిద్దరూ ఆ పాక దగ్గరకు వెళ్ళారు.

కుమ్మరి "మంచి నీరు పోసేదా? మా యింటి గంజి పోసేదా?" అన్నాడు.

"ఏదీ వద్దు. నీ పనితనం చూసి మురిసిపోదామని ఈ బాటసారులం ఆగిపోయాం" అన్నాడు కోకసుడు.

కుమ్మరి మంటిని కలుపుతునే వున్నాడు. తలమీద చిన్న పాగాలా కట్టిన గుడ్డ. నడుంకు యింకో గుడ్డ కట్టి వున్నాడు. ఎత్తి కట్టిన పంచ, కడుపు మీద పడ్డ ముడతలు, వక్షం మీద నెరశిన వెంట్రుకలు చెమటలో తడిసిపోతున్నాయ్. నుదుటి మీద నించి చెమట జారలు ముక్కు మీద నించి జారుతున్నాయి.

"తమోగుణం నించి రజోగుణం వేపు కదలుతున్న మానవుడు-ఈ కుమ్మరి" అన్నాడు కోకసుడు.

"జీవితానికి అర్థం తెలుసుకోడానికి జీవితాంతం శ్రమపడ్డాను. ఇది తెలుసుకోలేని పరమ రహస్యమేమో?" అని గోపకుడు తనకు కుమ్మరి చెప్పేదేమీ లేదన్నట్లు అటు చూడకండానే అన్నాడు. ఇంతలో కుమ్మరి మాటలు వినిపించాయి. "బాటసారి బాబుల్లారా! మన్ను మిన్ను మెత్తనయితేనే మనుషుల బ్రతుకంటారు. మెత్తనయిన మన్నంతా కుండలకు పనికిరాదు. పారేసింది పారేస్తాం. ఏ మట్టితో పది కాలాలున్న కుండలు చేస్తాం. ఏ మట్టితో ప్రమిదలు

చేస్తాం. ఈ మన్ను తాగేసి పారేసిన మట్టి చెంబుపై యిరిగిపోతాయి కొన్ని. ఏనాడో ఒకనాడు అన్నీ యిరిగిపోవలసిందే! మనిషిలాగ యివీ బుగ్గిలో కలవవలసిందే!''

అలా అంటూ మంటిని చక్రం దగ్గరకు మోస్తున్నాడు.

''మిత్రమా గోపకా...అటు చూడు. అక్కడేం వుందో చూడు'' అన్నాడు కుచేలుడు.

''ఏముంది? ఆరు ఆకుల చక్రం...''

''అది అందిచ్చే జీవిత రహస్యం ఆలోచించు.''

''ఈ జీవితార్థం చెప్పగలిగే వాడు ఆ దేముడే! ఆ దైవాంశని మనిషిలో వెతుక్కుంటూనే వున్నాను. ఆ చక్రంలో యేముంటుంది?'' అన్నాడు గోపకుడు ఉదాసీనంగా.

''నీ దేముడు ఈ స్తంభంలో వున్నాడా అని వేళాకోళం చేసిన హిరణ్యకశిపుని చరిత్ర యేం చెప్పింది?''

''అది కల్పన-నా కళ్ళతో చూడాలి-నమ్మాలి.''

''ఋషి పుంగవుడు యేమని చెప్పాడు? ఏ మనిషైతే దేవునితో మాటాడ గలడో, ఏ మనిషైతే ఆ దేవదేవుని అర్థం చేసుకోగలడో వాడు మానవ జాతిలో అపూర్వమైన వ్యక్తి అని. మనిషి యెదగడానికి, యెగరడానికి దేముడు మరే జంతువులకివ్వని రెండు రెక్కల నిచ్చాడట. ఒకటి బుద్ధిబలం, రెండవది అనుభవం. వీటితో ఒక్కసారి 'యెగిరి ఈ కుమ్మరి' చక్రం చెప్పిన జీవిత రహస్యం తెలుసుకో మిత్రమా!''

''గోపకుడు అలా కళ్ళప్పచెప్పి ఆ కుమ్మరి చక్రం వేపు చూస్తున్నాడు. కదలని చక్రం మెల్లగా కదలింది. మెల్లగా కదిలే వరకూ ఆ ఆకులు కనిపిస్తున్నాయ్. మన్ను కుండ రూపం దాల్చడానికి చక్రం జోరుగా కదిలేటప్పుడు అసలు ఆ ఆకులు కనిపించలేదు.

''ఆ కుమ్మరి, ఆ మట్టి, ఆ చక్రం, చక్రం తాలూకు ఆరు ఆకులు కదలని చక్రం. కదిలే చక్రం తయారుచేసిన కుండ వీటి గురించి నీ బుద్ధిబలం అనుభవం తెలిపిన జీవిత రహస్యం యేమిటి మిత్రమా?''

గోపకుడు తల పట్టుకున్నాడు.

''ఏం తలనొప్పిగా వుందా?''

''నా తల అంతా శూన్యంగా వున్నట్లుంది. అందులో మెదడు కాదు మన్ను వుందనిపిస్తోంది. ఏంటో బరువుగా వుంది. ఈ బరువుతో నా మనసు క్రుంగిపోతోంది. గుండె అదిరిపోతున్నది...మిత్రమా కుచేలా యేందారి?''

''ఎందుకలా బాధపడుతున్నావో...నీకు తెలుసుగానీ...నాకేం తెలుసు?''

''లేదు. నీవు తెలుసుకోగలవు.''

''అంత ధీమాగా యెలా చెప్తున్నావు?''

''నేనేం చేసినా ఫలం ఆపేక్షించే చేశాను. భయపడే చేశాను. మమకారంతో బ్రతికాను. దీనివలన న్యాయం, సత్యం, కరుణ, క్షమ, ప్రేమ, జ్ఞానాన్ని అలవరచుకొనే అలవాటుకు దూరమైపోయాను. నివ్వో? గజలక్ష్మిని చెక్కిన వాడివి. నేనిచ్చే సంపదను తూలనాడావు. ఒక పూట ఉపవాసం చేసి యిది ప్రజా కార్యమన్నట్లు కంకణం కట్టుకుని దీక్షతో చేశావు. ఈ కళాఖండం నిల్పిన దైవ శిల్పిగా నీ పేరు కలకాలం నిలవాలని, కనీసం ఆ రావణుడు కైలాస పర్వతం యెత్తే అపూర్వ శిల్పం దిగువగా నీ పేరు చెక్కమంటే కాదన్నావు. సంపద, కీర్తి కోసం ప్రాకులాడని నీవ్వు ఈ జీవిత రహస్యాన్ని తెలుసుకున్న వాడివి. మిత్రమా కుచేలా నేను రజోగుణం చంపుకుని తమో గుణంలోకి జారిన సోమరిపోతులా శక్తి వుడిగి వున్నాను. నేను ఈ పరిస్థితిలో భగవంతుని మీద మనస్సుంచమంటే వుంచలేను. ఎదురుగానున్న నా మిత్రుడివి దైవాంశ పొందిన వాడివి. నిన్ను నమ్మినాను, నీపై భారముంచినాను. నాకు బ్రతుకు రహస్యం చెప్పు మిత్రమా!''

కుచేలుని చిరు నగవుతో గోపకునికి మసకలు కమ్మి దృష్టి తేటపడింది.

''ఆ కుమ్మరి సృష్టికి కారకుడు భగవానుడు. ఏ సృష్టే శ్రమించనిది కాదనడానికి నిదర్శనం ఆ కుమ్మరి చెమట. ఇక ముడి పదార్థం మన్ను. ఇది మట్టిలో కలసిన మానవుల మట్టి. ఆ మన్ను మళ్ళీ యే రూపం దాల్చాలో భగవంతుడు నిర్ణయించడం లేదు. ఆ మట్టి పూర్వజన్మలో చేసుకున్న సుకృతం బట్టి-ఆ కర్మను బట్టి రూపును దాల్చుతోంది.''

''అయితే ఆ చక్రం...ఆ ఆరు ఆకులు''

''ఆ చక్రం మానవుడు. ఆ ఆరు ఆకులు కనిపించినన్నాళ్ళూ వాడు సరిగ్గా కదలని స్తబ్దుడే. అంటే కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యాలనే ఈ ఆరు ఆకులు మనిషిలో కనిపించినంతకాలం వాడు తమోగుణంతో స్తబ్దుడైన మానవుడే. వాడు రాయితో సమానం. ఏమీ సృష్టించకుండా బుగ్గయిపోతాడు.''

''ఆ కుండలు సృష్టించడానికి ఆ చక్రం జోరుగా తిరగాలి. అలా తిరిగి నప్పుడు ఆ ఆరు ఆకులు కనపడవు.''

''నిజం. కామ క్రోధ లోభ మోహాదులను మరచిన మనిషే నిజానికి రజో గుణ సంపన్నుడై కదలి, సృష్టించి సత్యగుణం అలవరచుకొనే అవకాశం పొందుతాడు.''

''నేను, నాది అన్న మాయా మోహితుడై అహంకారం వూబిలో చిక్కుకున్న మానవుడు ఆ పరిధి నుంచి కదలాలంటే ఏం చెయ్యాలి?''

''అదిగో చూడు-ఆ కుమ్మరి యేం చేస్తున్నాడో? చక్రాన్ని తిప్పుతున్నాడు. మంటి ముద్దను మలుస్తున్నాడు. అంటే కదలిక...కదలిక వలన ప్రతిఫలం తప్పక

## దీపావళి నివాళి


శాంతివలె కాంతి లోకాన కందళింప
జ్యోతివలె నీతి ప్రజకు మేల్ చూపు నొసగ
దీప్తివలె శుభప్రాప్తి నల్ దెసల మసల
అభినవముగ దీపావళి అలరుగాత!

మట్టి ప్రమిదెలలో కొడిగట్టి, మసక
మసక వెలుతురు చాయతో మలయుచున్న
పేద దివ్వెల కూపిరి పొదుకొల్పి
ఆదరించెడు పర్వమై అలరవలయు!

స్నేహమే జీవనమ్ము చేవదేరి
విశ్వమానవ కోటికి వెలుగుకలిమి
పంచిపెట్టుచు వెలయు దీపాళి మాన
వాళి కెల్లప్పుడాదర్శ మగుమగాత!

సమత, మమతయు జనతను సవదరింప
కవిత తీరున యువతయు చవుకళింప
నవత మానవతకును విన్నాణ మిడగ
చెలిమి గూర్చుత దీపికావళి నివాళి!

— వేముగంటి నరసింహాచార్యులు




వుంటుంది. అప్పుడే జీవితం క్రమబద్ధమై ఒక మధుర రాగాలాపనలా వుంటుంది. ఇదే జీవిత గమ్యం."

తన యెదురుగా వున్న కుచేలుడు గీతనుపదేశిస్తున్న శ్రీకృష్ణ పరమాత్మునిగా కనిపించడంతో గోపకుడు ఒక్కసారి సాష్టాంగపడి...

"గోవిందుడు నేరం చేసిన వాడైనా రాజుగా శిక్షించడానికి భయపడ్డవాడిని. కొడుకన్న మమకారంతో వాడే మహారాజు కావాలని కోరుకున్న వాడిని. ఇంతకు మించిన అహంకారం యింకేం వుంది? క్షమించు దేవ దేవా!" అంటూ భక్తితో పరవశ మంది కళ్ళలో కన్నీరు బొటబొటా కార్చేశాడు.

చాళుక్య కీర్తివర్మనీ, మైసూరు గంగరాజుల్నీ, రహప్పరాజుని ఓడించినవాడు, దక్షిణ కొంకన రాజ్యాన్ని, మరాఠీ మాటాడే ప్రదేశాలన్నీ జయించినవాడు, శుభాతుంగ అకాలవర్ష బిరుదులతో రాజ్యమేలిన కృష్ణరాజు జీవిత రహస్యం చివరకు తను కట్టించిన కైలాస దేవాలయంలో కాకుండా ఒక కుమ్మరివాని పాకలో తెలుసుకున్నాడు. విషాద యోగంతోనే అంతమౌతుందనుకున్న తన జీవితం విశ్వరూప సందర్శనంతో ముగిసినంత తృప్తితో చనిపోయాడు. వేంగి చాళుక్యులను ఒకనాడు ఓడించిన అతని పెద్ద కొడుకు గోవిందుడు ప్రభుత్వవర్ష, విక్రమావలోక వంటి బిరుదులు తగిలించుకుని యేడేళ్ళు యేలాడు. ఈ యేడేళ్లా తమ్ముడు ధృవునికి రాచకార్యం అప్పగించి తను విషయలోలుడైపోయాడు. సమాజం సృష్టించుకున్న విలువలను వాటిని రక్షించవలసిన రాజే భంగపరుస్తుంటే ప్రజల్లో భయం ప్రబలింది.

ఇలాంటి సమయంలో ఒక శుభదినాన ధృవుని భార్య శీల భట్టారిక తన పర్యవేక్షణలో ఒక ఇరవై దాటిన అమ్మాయికి పెళ్లి ముస్తాబు చెయ్యిస్తున్నది. పెళ్ళికూతురు పెద్దలపుర యెరుపు పట్టుచీర కట్టి, వెండి ఝరీ పువ్వుల రవికె తొడిగింది. కళ్లలో కాటుక, నుదుట కుంకుమ రేఖ, చందనపు అత్తరు పూసిన వాసన, మెడలో ముత్యాలహారం, మణులు తాపిన కంకణాలు, చేతిగోళ్లకు పారాణి రంగు నవరత్నాలు తాపిన పాపిడిబిందె, కర్ణశోభనలతో పెళ్ళికూతురి ముసిముసి నగవులతో పొంకంగా వుంది. నడుమునకున్న వడ్డాణంతో నట్టువరాలిగా బింకంగా వుంది.

పెళ్లి వేకువఝాము ముహూర్తం. అర్థరాత్రి. అందరూ చిన్న చిన్న కునుకుపాట్లో కనురెప్పల బరువుతో వున్న సమయంలో పెళ్ళికూతుర్ని యెవరో యెత్తుకపోయారు. శీలాదేవి చెవికీ వార్త రాగానే చప్పున భర్త ధృవుని గాఢనిద్ర నించి లేపింది.

"ఎవర్నీ పంపి లాభం లేదు. మీరే వెళ్లాలి" అంటూ గబగబ భర్త యుద్ధానికి బయలుదేరినట్టు కత్తి అందిచింది.

"ఇదెందుకు?"

శీలాదేవి చెవిలో గబగబ విషయాన్ని సూక్ష్మంగా చెప్పి భర్తను పరుగెత్తించింది.

అర్థరాత్రి వరకు ప్రమిద వెలుగులో విశ్వవర్మ చెక్కుతున్నవాడు నంది మండపంలో మేనువాల్చాడు. మిగతా శిల్పులంతా చీకటిపడకముందే వెళ్ళిపోయారు. ఒంటరిగా వున్నా ఒంటరిగా లేనట్లే వున్నాడు. తన చుట్టూ చీకట్లో యీ దేవతా విగ్రహాలు కథలుతున్నట్లూ, యేదో దివ్య భాషలో మాటాడుతున్నట్టూ అనిపిస్తుందతనికి. పెరిగిన గడ్డం, కట్టిన కాషాయరంగు వస్త్రాలతో ఒక ఋషిలా వున్నాడు. ప్రక్కన పడివున్న ఉలి ఒక త్రిశూలంలా వుంది. చప్పున యేదో ఒక నీడ మండపం బయట కనిపించింది. అడుగుల చప్పుడు, గుసగుసలు రాను రాను ఒకరు కాదు, ఎందరో... చౌరబడ్డా కళ్ళు విప్పి చూస్తున్నాడు. చివరకు రెండే రెండు నీడలు కనిపించాయి. ఇద్దరు పెనుగులాడుతున్నారు. ఆ పెనుగులాటలో ఒక స్త్రీ గగ్గోలు పెట్తే, మూతి కట్టడంవలన రోదనగా వినిపించింది.

"ఎవరూ?" అన్నాడే గానీ అది విశ్వవర్మ చెవులకే వినిపించాయి. గబగబా లేచాడు. పశ్చిమ ద్వారంలో భటులు నిల్చున్నట్టు కనిపించింది. ఏదో ఘోరం యీ దేవాలయంలో జరిగిపోతోందని గబగబ ముందుకొచ్చి-

"భటుల్లారా! దేవాలయంలో యెవరో దూరిపోయారు... ఘోరం... ఘోరం జరిగిపోతుంది"

ఎంత గట్టిగా అరిచాడో గోవిందుడు 'చంపండి వాడ్ని' అని అరిచాడు. చీకట్లో పరుగులు. గబగబ గెంతి కాలభైరవుని చాటులో నిల్చున్నాడు. సరిగ్గా అక్కడికే ఆ అమ్మాయిని ఈడ్చుకుంటూ వచ్చిన మగ విగ్రహం కనిపించింది. అప్పటికే యీ కేకలు విన్న ధృవుడు తన పరివారంతో ఆలయంలో అడుగుపెట్టాడు...

"ఎక్కడ?"

"ఇక్కడ కాలభైరవుని యెదరగా... నంది మండపం దగ్గర..." అరిచాడు విశ్వవర్మ.

కాగడాలతో ధృవుడు. ఆ వెలుతురులో గోవిందునీ చేతులు, మూతి కట్టివేసి వున్న పూర్ణవదనను చూసి ధృవుడు మహారాజుకి యివ్వవలసిన గౌరవ సూచకం చేసి

"ప్రధాన శిల్పి కోకముని కోడలు కాబోతున్న పూర్ణవదనను ఇలా తెప్పించడం భావ్యమా?"


"నాకిది అలవాటు- వెళ్లిపో యిక్కడినించి."

ధృవుడు యెర్రగించి చూడగానే

"వెళ్ళు, ఇది రాజాజ్ఞ"

"నేను కోరినది అనుభవించకుండా వదలను" అని మళ్లీ అరిచాడు గోవిందుడు.

"అది మీ కుమార్తె."



"అబద్ధం ఆడితే లొంగిపోతావా?"

"నిజం. అది మీ కుమార్తె. అన్ని విషయాలు తరవాత వివరంగా చెప్తాను. వదలండి."

"అది నీ భార్య పెంచిన దాసీ కుమార్తె."

"నీ పాపం కప్పడానికి నా భార్య యిరవైయేళ్ళ దాచిన రహస్యం ఇది. హారిణికి నీ వలన కలిగిన బిడ్డ యిది. ఇకనైనా వదలుతావా? లేదా?"

"ఇవన్నీ కట్టు కథలు. దీన్ని అనుభవించకుండా వదలనంటే వదలను."

"నీ పాప పరిహారం కోసం అమ్మ యీ దేవాలయం కట్టమని వుపవాసాలు చేసింది. ఈ దేవాలయంలోనే నీ కామ విలాసాలు చూపించడానికి నెట్టుకున్నావు. అందులో నీ స్వంత రక్తంతో నీ పాపం పండింది. ఇప్పుడే ధర్మం జయిస్తుందో, అధర్మం జయిస్తుందో తేల్చుకోవాలి. లే... నిల్చో... ఈ నిల్చో... యువరాజుగా యీ నేరం చేయబోతున్న పాపాత్ముడ్ని ఆజ్ఞాపిస్తున్నాను. లేస్తావా, లేదా?" కత్తియెత్తాడు ధృవుడు.

"రాజాధిరాజుపై కత్తియెత్తుతావా? ఆ కత్తితోనే నిన్ను హతమార్చకపోతే నేను వేంగి చాళుక్యుని విజేతనే కాను..."

"అదేదో యిప్పుడే తేల్చుకుందాం.ఆలయం బయటకు పద. అక్కడ తేల్చుకుందాం."

"నా కోరిక తీరనిది నేను రాను" అనగానే ధృవుడు ఆగ్రహంతో గోవిందుని గబగబ యీడ్చేసి తనతో వచ్చిన భటులతో "పూర్ణవదనను కట్లువిప్పి తీసుక వెళ్లండి. శీలభట్టారిక బయట వున్నది నేను పెళ్లి జరిపించమన్నానని చెప్పండి. నేను వెనుకనుంచి వస్తాను."

గోవిందుడు అరుస్తూ ఆజ్ఞాపిస్తూ వున్నా వినకుండా భటులు పూర్ణవదనను తీసుకపోయారు. ఆలయం బయట శీలా మహాదేవి కాచుకుని వుంది. పూర్ణవదనను తన పల్లకీలో యెక్కించుకు వెళ్లిపోయింది. బయటకు గోవిందుని యీడ్చుక వచ్చి, కాళ్ళ చేతులు కట్టమని ఆజ్ఞాపించాడు. భటులు గోవిందుని కాళ్ళు, చేతులు కట్టారు. తెల్లవారే వరకూ అరుస్తూనే వున్నాడు.

తెల్లవారింది.

"ఇన్నాళ్లా నా బదులు రాజ్యం యేలే అధికారం నీకిచ్చాను. ఈ క్షణం నించీ ఆ అధికారం తీసుకుంటున్నాను" అరిచాడు గోవిందుడు.


అలా అరుస్తున్నవాడి చేతికి కత్తి అందిచ్చాడు. కట్లు విప్పించాడు.

"నీవ్వు రాజువో, నేను రాజునో యీవేళనే తేల్చుకుందాం" అన్నాడు ధృవుడు. గోవిందుడు కత్తి ఝుళిపించాడు.

"ఈ దేవాలయం యెదరగా వద్దు. పద ఉత్తర వేపు యీ కొండ దాటితే కనిపించే మైదానంలో మన శౌర్య పరాక్రమాలు చూపిద్దాం."



—చిత్రం: P.V. సాయిరాం, కొవ్వూరు.




వినిపించుకోకుండా గోవిందుడు ధృవుని చంపడానికి వచ్చాడు. తప్పించుకుని అలా వెనుకకు నడుస్తూ ఒక్కసారి విజృంభించాడు ధృవుడు. కుప్పలుగా పడిన రాళ్ల మీద గెంతుతూ, కదలిన రాళ్లను తప్పించుకుంటూ హోరాహోరీగా యిద్దరూ పోరాడారు. గోవిందుడు తప్పించుకుని పారిపోయి, ముత్తరాస అనే గంగవంశపురాజు సహాయంతో ధృవునితో పోరాటానికి వచ్చాడు. చివరకు తమ్ముని చేతిలో గోవిందుడు చనిపోయాడు. ధృవుడు రాష్ట్రకూట సింహాసనం అధిష్టించి నిరుపమ కవివల్లభ, ధారావర్ష, శ్రీవల్లభ అన్న బిరుదులతో రాజ్యమేలాడు.

— సమాప్తం

## ముక్తాయింపు

రాష్ట్రకూట వంశపు మహారాజాధిరాజు దంతిదుర్గుడు క్రీస్తుశకం 758లో గతించాడు. అతనికి పురుష సంతతి లేనందున అతని పినతండ్రి కృష్ణ రాజయ్యాడు. అతని కాలంలోనే ఎల్లోరాలో కైలాస దేవాలయ నిర్మాణం మొదలైంది. అతని తదనంతరం అతని పెద్ద కొడుకు గోవిందుడు రాజయ్యాడు. అతడు విలాసాలకులోనై పాపాలెన్నో చేసి తమ్ముడు ధృవునితో పోరాడి పోయాడు. ధృవుడు రాష్ట్రకూట సామ్రాజ్యానికి అధిపతి అయ్యాడు. అతని భార్య చాళుక్య రాజు విష్ణువర్ధనుని కుమార్తె శీలాదేవి. వెరుల్ (ఎల్లూరా లేక ఎలాపుర) శివాలయ మహత్యం గ్రంథం ప్రకారం కృష్ణరాజు తన భార్య కైలాస దేవాలయం కట్టించే వరకు నిరాహార దీక్ష పూనిందని ప్రతిష్ఠానపురం కోకసునికి ప్రధాన శిల్పిగా ఆలయం కట్టమని నియోగించాడు. అతను యేడు వేల మంది పనివాళ్ళతో యీ కైలాస దేవాలయం చెక్కాడు. ఇది చరిత్ర. దీనిని ఆధారంగా చేసుకుని ఈ కథను, సంఘటనలను కల్పించాను. శ్రీ టి.వి. పతిగారు యేలూరా మీద రాసిన గ్రంథం, శ్రీ బి.సి. సింహా, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పండితుని గ్రంథాలు, భగవద్గీత యీ రచనకు కొంతవరకు సహాయపడ్డాయి.

— రచయిత